WANTED
జిల్లాల వారీగా ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ / మండల రిపోర్టర్లు కావలెను.
తెలంగాణ అస్తిత్వానికి మార్గదర్శిగా, ప్రజా గొంతుకగా మీ ముందుకు వస్తున్న "వారధి తెలుగు దినపత్రిక" లో పనిచేయుటకు ఉమ్మడి జిల్లా బ్యూరోలు/ జిల్లా స్టాఫ్ రిపోర్టర్/మండల రిపోర్టర్లు ను ఆహ్వానిస్తోంది. అనుభవం, తెలుగు భాషపై పట్టు ఉన్న వారు.. ఆసక్తి గల వారు సంప్రదించవచ్చు.
సంప్రదించాల్సిన నెంబర్లు:
9492580091

Facebook.varadhinews
విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com
సంపుటి:1
సంచిక:26
ఆదివారం,
29.09.2024

# 50 లక్షల సభ్యత్వం చేయాల్సిందే

- లోక్‌సభ ఎన్నికల్లో 77 లక్షల ఓట్లొచ్చాయి
- కేవలం 9 లక్షల సభ్యత్వం మాత్రమే చేస్తారా..?
- రాష్ట్ర బీజేపీ నేతలకు జేపీ నడ్డా క్లాస్
- స్థానిక సమస్యలపై పోరాడాలని సూచన



2 లో



# అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మహిళలంతా ఏకం కావాలి

- మహిళా లాయర్లతో జాతీయ స్థాయిలో నెట్‌వర్క్
- మహిళాభ్యుదయంలో ఇంకా వెనుకబడే ఉన్నాం
- లాయర్లు పేదల పక్షాన నిలబడాలి
- జడ్జిలు, పిటిషనర్ల మధ్య ప్రైవేటు సంభాషణలు ఉండకూడదు
- ఏఐ సాయంతో బాధితులకు న్యాయం చేయాలి

నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

2 లో



# మహిళలే యజమానులు

- ప్రతి కుటుంబానికి ఫ్యామిలీ డిజిటల్ కార్డులు
- రేషన్, ఆరోగ్యం, సంక్షేమ వివరాలన్నీ అందులోనే
- అక్టోబర్ 3 నుంచి పైలట్‌ప్రాజెక్ట్
- ఫ్యామిలీ నిర్ధారణకు ఇంటింటి సర్వే
- బ్యాంక్ అకౌంట్, పాన్ కార్డు వివరాలు సేకరించొద్దు
- సీనియర్ అధికారులతో పరిశీలన
- మంత్రులు, అధికారుల సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశాలు



> కుటుంబ డిజిటల్ కార్డుల జారీ కోసం అక్టోబర్ 3న పైలట్ ప్రాజెక్టు ప్రారంభించి ఇంటింటి పరిశీలన చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. రేషన్ కార్డు, ఆరోగ్యశ్రీ, సంక్షేమ పథకాల్లో డేటా ఆధారంగా ప్రస్తుతం కుటుంబాన్ని నిర్ధారించి క్షేత్రస్థాయి పరిశీలన చేయాలన్నారు. బ్యాంకు ఖాతాలు, పాన్ కార్డు వంటి అనవసర సమాచారం సేకరించవద్దని సీఎం స్పష్టం చేశారు. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక పట్టణ, ఒక గ్రామీణ ప్రాంతాన్ని పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టాలన్నారు.

**వారధి, స్టేట్ బ్యూరో:**

మహిళే యజమానిగా కుటుంబ డిజిటల్ హెల్త్ కార్డులు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. కార్డు వెనకాల కుటుంబంలోని ఇతర సభ్యుల వివరాలు ఉండాలని సూచించారు. కుటుంబ డిజిటల్ కార్డులపై సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈనెల 25 నుంచి 27 వరకు రాజస్థాన్, హర్యానా, కర్ణాటక, మహారాష్ట్రలో పర్యటించిన అధికారులు అధ్యయనాల వివరాలు పవర్ పాయింట్ ప్రజెంటేన్ ద్వారా సీఎంకు తెలిపారు. కార్డులు ఇచ్చిన ఇతర రాష్ట్రాల్లోని ఉపయోగకరమైన అంశాలను స్వీకరించాలని సీఎం సూచించారు. కుటుంబ డిజిటల్ కార్డుల్లో ఏయే వివరాలు ఉండాలని అప్ డేట్ ఎలా చేసుకోవాలనే వివరాలను రేపు సాయంత్రంలోగా కేబినెట్ సబ్ కమిటీకి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి తెలిపారు. మంత్రివర్గ ఉప సంఘం సూచనల మేరకు మార్పులు, చేర్పులు చేసి తుది నివేదిక తయారు చేయాలన్నారు.

**ఇంటింటి పరిశీలన**

పూర్తిగా గ్రామీణ ప్రాంతాలున్న నియోజకవర్గాల్లో రెండు గ్రామాలు పూర్తిగా పట్టణ ప్రాంతాలున్న చోట రెండు వార్డులు లేదా డివిజన్లలో పైలట్ ప్రాజెక్టు చేపట్టాలన్నారు. పైలట్ ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం గ్రామీణ ప్రాంతాల్లో ఆర్డీవో, పట్టణ, నగర ప్రాంతాల్లో జోనల్ కమిషనర్ స్థాయి అధికారిని నియమించాలని సీఎస్‌కు రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇటీవల వరదల సమయంలో పనిచేసిన సీనియర్ అధికారులను పర్యవేక్షకులుగా నియమించాలన్నారు. క్షేత్ర స్థాయి పరిశీలన సమగ్రంగా కచ్చితత్వంతో చేపట్టాలని, ఎటువంటి లోపాలకు తావులేకుండా చూడాలని సీఎం స్పష్టం చేశారు.



# కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?

- మమ్మల్ని అయోమయంలోకి నెట్టొద్దు...
- ఇంగ్లీష్ రాకుండా కాళేశ్వరం సీఈ ఎలా అయ్యారు?
- మాజీ ఈఎన్సీ వెంకటేశ్వర్లుపై కమిషన్ సీరియస్

**వారధి, స్టేట్ బ్యూరో:**

మాజీ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ నల్లా వెంకటేశ్వర్లుపై జస్టిస్ పీసీ ఘోష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీకెంట్ ఫైల్స్‌పై వెంకటేశ్వర్లు చెప్పిన సమాధానంపై మండిపడ్డారు. తన వద్ద ప్లాన్స్, డిజైన్స్ ఉన్నాయని కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా? అని జస్టిస్ ఘోష్ ప్రశ్నించారు. గతంలో కాళేశ్వరం

2 లో

# పథకాలకు పాతర.. సీఎం ఫోటోలతో జాతరా?

- ఇదేనా సర్కారు వారి దసరా కానుక
- సీఎం రేవంత్‌పై మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఫైర్

**వారధి న్యూస్, వనపర్తి:**

పథకాలకు పాతర వేసి.. ప్రభుత్వ కార్యాలయాల్లో సీఎం ఫోటోలతో జాతర చేయడమేనా కాంగ్రెస్ ప్రభుత్వ దసరా కానుక అంటూ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం నాడు ఆయన 6 గ్యారెంటీలు అమలు ఎక్కడ అంటూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల డీఏలకు ఇంత వరకు దిక్కు లేదని.. పీఆర్సీ గురించిన ఊసు లేదని.. ఎకరాకు రూ.7500 రైతు భరోసా మాటెత్తడం లేదని.. అరకొర రుణమాఫీతో చేతులు దులుపుకున్నారని మండిపడ్డారు. అన్నదాతలను బ్యాంకు కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నారని విమర్శించారు. ఆసరా పెన్షన్ రూ.4000కు పెంపు ఎప్పటి నుంచో చెప్పడం లేదని.. మహిళలకు



2 లో

# పేదల జోలికెళ్లం..

- ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే మా ధ్యేయం
- అక్రమ కట్టడాలను మాత్రమే కూలుస్తున్నాం
- అక్రమ కట్టడాల వెనుక బడా బాబులు
- హైడ్రాపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం
- పేదలకు బూచిగా చూపించొద్దు
- జన్వాడ ఫామ్‌హౌస్‌ను కూల్చట్లేదు
- అది హైడ్రా పరిధిలోకి రాదు
- హైడ్రా చీఫ్ రంగనాథ్ సంచలన వ్యాఖ్యలు



**వారధి, స్టేట్ బ్యూరో:**

పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదని, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణే సంస్థ లక్ష్యమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. పరిశుభ్రమైన వాతావరణం అనేది రాజ్యాంగంలో భాగమని, పరిశుభ్రమైన వాతావరణం జీవించే హక్కులో భాగమని ఆయన తెలిపారు. ప్రభుత్వ

2 లో

# ఎనిమిదో తరగతి విద్యార్థినిపై అత్యాచారం

- అసిఫాబాద్ జిల్లాలో దారుణం
- రోడ్డుపై బైఠాయించిన విద్యార్థులు, గ్రామస్థులు
- జైనూర్ ఘటన మరువకముందే మరో ఘోరం

**వారధి న్యూస్, ఆసిఫాబాద్:**

కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో సెప్టెంబరు 27న పాఠశాల ముగించుకొని ఇంటికి తిరిగి వెళ్లే క్రమంలో ఎనిమిదో తరగతి చదివే మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన సాగర్ అనే యువకుడు బలవంతంగా ఇంట్లోకి తీసుకెళ్లి అఘాయిత్యానికి పాల్పడ్డాడు. బాలిక ఏడ్చుకుంటూ వెళ్లి కుటుంబ సభ్యులకు జరిగిన దుర్ఘటన గురించి చెప్పింది. మైనర్ బాలిక కుటుంబ సభ్యులు నిందితుడైన సాగర్ ఇంటికి వెళ్లి అడిగే ప్రయత్నం చేయగా తలుపులు

2 లో

# పేదల కన్నీళ్లపై అభివృద్ధా..?

- ప్రజల నెత్తి హైడ్రోజన్ బాంబులా హైడ్రా
- బుచ్చమ్మది ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే
- కూల్చివేతలు కాదు.. నిర్మాణాలపై దృష్టిపెట్టండి
- మూసీ సుందరీకరణతో ఎవరికి లాభం..?
- మూసీలో ప్రజల నెత్తురు పారిస్తావా..?
- బాధితులకు అండగా ఉంటాం
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీష్‌రావు ఆగ్రహం
- తెలంగాణ భవన్‌కు హైడ్రా బాధితుల క్యూ
- వారి బాధలు విని కంటతడి పెట్టిన హరీష్ రావు





**వారధి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో పాలన చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మూసీపై అఖిలపక్ష సమావేశం తర్వాత ముందుకెళ్లాలని సూచించారు. బీఆర్ఎస్ లీగల్ బృందం బాధితులకు అండగా ఉంటుందని హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. తెలంగాణ భవన్‌కు వచ్చిన మూసీ ప్రాంత బాధితులతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ లీగల్

2 లో

# మమ్మీ, డాడీ కల్చర్ మనకొద్దు.. మమ్మీ అంటే దెయ్యం.. డాడీ అంటే గాడిద

- అమ్మ, నాన్న పదాలే ముద్దు
- విజ్ఞానంతో పాటు దేశభక్తిని నేర్పేవి శిశు మందిర్‌లు
- కాంగ్రెస్ సర్కారు హైడ్రాతో తలగొక్కుంటోంది
- కూల్చివేతలే సీఎం రేవంత్ కొంప ముంచుతాయ్
- జగన్ తీరు హిందుత్వంపై దాడి
- ఆయన అబ్దుల్ కలాం కంటే తోపా
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**వారధి, స్టేట్ బ్యూరో:**

మమ్మీ, డాడీ కల్చర్ మనకొద్దు.. అమ్మానాన్నే ముద్దు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఈరోజు హైదరాబాద్ కిస్మత్ పురా రోడ్డులోని బండ్లగూడ జాగీర్ వద్దనున్న శ్రీ విద్యారణ్య ఆవాస విద్యాలయం ఆవరణలో నిర్మించిన నూతన భవన ప్రారంభ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మమ్మీ అంటే దెయ్యం... డాడీ అంటే గాడిద

2 లో




# రేబిస్ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**వారధి న్యూస్,మంచిర్యాల:** వీధి కుక్కల కారణంగా వ్యాప్తి చెందే రేబిస్ వ్యాధి పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం అంతర్జాతీయ రాబిస్ వ్యాధి దినోత్సవం సందర్భంగా, జిల్లా కేంద్రంలోని ప్రాథమిక పశువైద్య కేంద్రంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శంకర్ తో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా, రేబిస్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పెంపుడు జంతువులకు సమయానుసారంగా రేబిస్ వ్యాక్సినేషన్ చేయాలని, కుక్క కరిచినప్పుడు వెంటనే రేబిస్ వ్యాక్సినేషన్ తీసుకోవడం తప్పనిసరిగా అవసరమని, ఆలస్యం చేస్తే ప్రమాదం జరుగవచ్చని వెల్లడించారు.యానిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి, ప్రభుత్వ ఆదేశాల మేరకు మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీల పరిధిలో రోజుకు 40 నుండి 50 వీధి కుక్కల వరకు సర్జరీ చేయడం జరుగుతుందని, దీని ద్వారా పునరుత్పత్తిని నియంత్రించవచ్చని తెలిపారు. వీధి కుక్కల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మున్సిపాలిటీలు, గ్రామపంచాయతీలలో గల వీధి కుక్కల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తే తగు చర్యలు తీసుకుంటారని పేర్కొన్నారు. జిల్లాలో పెంపుడు జంతువులకు ఉచిత రేబిస్ వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని, పెంపుడు జంతువుల యజమానులు తమ కుక్కలు, పిల్లుల వివరాలు మున్సిపాలిటీ లేదా గ్రామపంచాయతీ కార్యాలయంలో నమోదు చేయాలని, ప్రతి సంవత్సరం సకాలంలో వ్యాధి నివారణ టీకాలు వేయించాల్సిందిగా సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, పశు వైద్యాధికారి డా. శంకర లింగం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, పెంపుడు జంతువుల యజమానులు, జంతు ప్రేమికులు తదితరులు పాల్గొన్నారు.




# భగత్ సింగ్ యువత ఆధ్వర్యంలో భగత్ సింగ్ జయంతి వేడుకలు

**వారధి న్యూస్, మందమర్రి :** భగత్ సింగ్ యువత ఆధ్వర్యంలో మందమర్రి మార్కెట్లో శనివారం భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలు ఘనంగా జరిపారు.జయంతిలో భాగంగా భగత్ సింగ్ యువత స్థానిక దుకాణాల్లో పండ్ల షాపులలో గల వ్యాపారస్తులకు మిఠాయిలు పంచిపెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ యువత అందే శ్రీకాంత్,రాయబారపు కిరణ్ మాట్లాడుతూ భగత్ సింగ్ ఆశయాలను యువత కొనసాగించాలని ముఖ్యంగా యువత నేటి కాలంలో పక్కదోవ పట్టకుండా సరైన దారులు నడుస్తూ భగత్ సింగ్ ఆశయాలను కొనసాగించాలని అన్నారు.ఈ కార్యక్రమాల్లో భగత్ సింగ్ యువత, రామన్ కాలనీ యువత, పలు ఏరియాలలో నుండి యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కమిషన్‌కు తప్పుడు సమాచారం ఇస్తారా?

**మొదటిపేజీ తరువాయి**

ఈఎన్సీగా పని చేసిన వెంకటేశ్వర్లు ఇవాళ కమిషన్ ఎదుట విచారణకు హాజరయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి ఆయనను కమిషన్ ప్రశ్నించింది. ప్రత్యేకంగా మేడిగడ్డ ఆనకట్టకు సీకెంట్ ఫైల్స్ వినియోగించమని ఎవరు సూచించారని కమిషన్ ఛైర్మన్ ప్రశ్నించగా సీడీఓసీఈ సూచనల మేరకు ఇలా చేశానని సమాధానమిచ్చారు. దీనిపై కమిషన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.

**ఇంగ్లీష్ రాకుండా సీఈ ఎలా అయ్యారు..?**

కమిషన్‌ను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేయవద్దని ఘాటుగా జస్టిస్ ఘోష్ వ్యాఖ్యానించారు. అయితే, తన సమాధానాన్ని సరిచూసుకునే అవకాశం ఇవ్వాలని వెంకటేశ్వర్లు కోరగా దీనికి అంగీకరించబోనని తేల్చి చెప్పారు. తగిన దస్త్రాలు సమర్పిస్తే సవరించుకునే అవకాశం ఇస్తామని అన్నారు. తనకు ఆంగ్లంపై పూర్తిగా పట్టు లేదని వెంకటేశ్వర్లు తెలపగా ఆంగ్లంపై పట్టు లేకుండానే కాళేశ్వరం సీఈగా ఎలా పని చేశారని కమిషన్ అసహనం వ్యక్తం చేసింది. డీపీఆర్ ఆమోదం తర్వాత డిజైన్లలో మార్పులు ఎందుకు జరిగాయన్న కమిషన్ గేట్ల సంఖ్య, సైజ్, రాఫ్ట్, పిల్లర్ల సంఖ్యలో మార్పు ఎందుకు వచ్చిందనే వివరాలు కోరింది. ఈ నిర్ణయాన్ని ఎవరు తీసుకున్నారని ప్రశ్నించింది. సవరించిన అంచనాలు ఎప్పుడు ఆమోదించారు..బ్యారేజీ పొడవులో మార్పు ఎందుకు వచ్చిందని కమిషన్ అడిగిన ప్రశ్నకు సీడీఓ సీఈ నిర్ణయం మేరకే మార్పులు జరిగాయని ఈఎన్సీ వెంకటేశ్వర్లు వివరించారు. కాగా సవరించిన అంచనాలను ఎవరు ఎప్పుడు ఆమోదించారనే విషయంపై కమిషన్ ఆరా తీసింది. 2018 మే 19న మొదటి, 2021 సెప్టెంబర్ 6న రెండో సవరణ జరిగిందని వెంకటేశ్వర్లు కమిషన్‌కు తెలిపారు. ఆనకట్టల నిర్మాణానికి 11 అనుమతులు తీసుకున్నట్లుగా తెలిపారు. కాగా ఉన్నత స్థాయి కమిటీలో ఉండే వారి గురించి ఘోష్ కమిషన్ ఆరా తీసింది.

**ప్రశ్నల వర్షం కురిపించిన కమిషన్**

బ్యారేజీల నిర్మాణ వ్యయం ఎంత? వ్యాప్కోప్ నివేదికను ఎవరు ఆమోదించారు? సవరించిన అంచనాలు ఆమోదించింది ఎవరు? ఎప్పుడు? తదితర అంశాలపై కమిషన్ ఆరా తీసింది. దీనిపై వెంకటేశ్వర్లు వివరణఇస్తూ నిర్మాణానికి సంబంధించిన వివరాలు డీపీఆర్‌లో ఉన్నాయని వాటిని రేపు ప్రకటిస్తామని తెలిపారు. వ్యాప్కో ప్ నివేదికను 2016లో ఉన్నతస్థాయి కమిటీ ఆమోదించిందని కమిషన్‌కు తెలిపారు. 2018 మే 19న మొదటి,2021 సెప్టెంబర్ 6న రెండో సవరణ జరిగిందని వివరించారు. ఆనకట్టల నిర్మాణానికి 11 అనుమతులు తీసుకున్నట్లుగా తెలిపారు.

# పథకాలకు పాతర.. సీఎం ఫోటోలతో జాతరా?

**మొదటిపేజీ తరువాయి**

గృహజ్యోతి కింద రూ.2500 హామీ అటకెక్కించారన్నారు. కళ్యాణ లక్ష్మికి తులం బంగారం లేదని.. ఆడబిడ్డలకు అమ్మఒడి కింద రూ.12 వేలు, రూ.13 వేలు ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ కిట్ మాయం చేశారని.. గర్భవతులకు న్యూట్రిషన్ కిట్ కట్ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ చీరలు నిలిపేసి.. నేతన్నల బతుకుల్లో మన్నుపోశారని తెలిపారు. హైడ్రా పేరుతో పేదల కంటికి కునుకు లేకుండా ..కూల్చివేతలతో వారి బతుకుల్లో నిప్పులు పోశారని.. మొత్తంగా రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసి.. పేదల బతుకులను ఛిద్రం చేస్తున్నారన్నారు. రైతన్నలను ఆగం చేసి .. వ్యవసాయ రంగాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని.. కానీ ప్రతీ కార్యాలయంలో సీఎం రేవంత్ ఫోటో అక్టోబర్ 7 లోపు పెట్టాలని ఆదేశాలు ఇచ్చారని సెటైర్లు వేశారు. ప్రభుత్వం వచ్చి 10 నెలలైనా 6 గ్యారంటీల అమలుకు మాత్రం ఆదేశాలు లేవని.. ఆరు గ్యారంటీల అమలును పట్టించుకోని ప్రభుత్వం ఆగమేఘాల మీద సీఎం ఫోటో ప్రభుత్వ కార్యాలయాల్లో పెట్టాలన్న ఆదేశాలు మాత్రం ఇస్తున్నారని.. ఇదేనా కాంగ్రెస్ సర్కారు దసరా కానుక అంటూ మండిపడ్డారు.

# అఘాయిత్యాలకు వ్యతిరేకంగా మహిళలంతా ఏకం కావాలి




**వారధి, స్టేట్ బ్యూరో:**

మహిళల విషయంలో మన సమాజం ఆలోచనా ధోరణి మారాలని భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. దేశంలో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలకు సమర్థవంతంగా చెక్ పెట్టేందుకు, కేసుల సత్వర పరిష్కారం కోసం మహిళా లాయర్లతో జాతీయ స్థాయిలో ఒక బలమైన నెట్‌వర్క్ ఏర్పాటు చేయాల్సి ఉందని ఆమె అభిప్రాయపడ్డారు. శనివారం హైదరాబాద్ శివారులోని నల్సార్ యూనివర్సిటీ 21వ స్నాతకోత్సవంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వర్సిటీలోని వివిధ విభాగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము బంగారు పతకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ హైకోర్టు గవర్నర్ అలోక్ అరాధే, తదితరులు హాజరయ్యారు.

**ఆ పూచీ వర్సిటీలదే..**

అనేక రంగాల్లో ముందడుగు వేసిన మన సమాజం.. మహిళాభ్యుదయం విషయంలో మాత్రం వెనకబడే ఉందని రాష్ట్రపతి ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఏదోమూల నేటికీ వారిపై జరుగుతున్న అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయని, వాటిని అరికట్టాలంటే నల్సార్ వంటి లా వర్సిటీలన్నీ కలిసి, మహిళా వకీళ్లుగా ఉన్న తమ పూర్వ విద్యార్థులతో ఓ జాతీయ నెట్‌వర్క్ ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలన్నారు.

**పేదల పక్షాన నిలవండి..**

మనదేశంలో నేటికీ సంపన్నులకు అందినంత వేగంగా పేదలకు న్యాయం అందటం లేదని, కనుక న్యాయవాదులు, అట్టడుగు వర్గాల బాధితుల పక్షాన నిలబడి వారికి న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. దక్షిణాఫ్రికా నుంచి మహాత్మా గాంధీ బీహార్‌లోని చంపారన్ పేద రైతుల పక్షాన నిలిచి విజయం సాధించారని గుర్తుచేశారు. ప్రతి 10 గ్రామాలకు ముగ్గురు న్యాయాధికారులు ఉండాలని, వివాదం పరిష్కారం అయ్యే వరకు జడ్జీలు, పిటిషనర్ల మధ్య ఎలాంటి ప్రైవేట్ సంభాషణలు ఉండకూడదని చాణిక్యుడు తన అర్థశాస్త్రంలో చెప్పిన విషయాన్ని ముర్ము ప్రస్తావించారు.

**ఘన స్వాగతం..**

ఉదయం హకీంపేట విమానాశ్రయానికి వచ్చిన రాష్ట్రపతికి గవర్నర్, ముఖ్యమంత్రి, మంత్రి సీతక్క, మేయర్ తదితరులు ఘన స్వాగతం పలికారు. నల్సార్ వర్సిటీ స్నాతకోత్సవం తర్వాత బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకున్న ముర్ము.. అక్కడ ఏర్పాటు చేసిన భారతీయ కళా మహోత్సవ్‌ను ప్రారంభించారు. ఎనిమిది రోజుల పాటు ఈ కార్యక్రమం సాగనుంది. రాష్ట్రపతి పర్యటన సందర్భంగా 'మినిస్టర్ ఇన్ వెయిటింగ్'గా మంత్రి సీతక్కను రాష్ట్ర ప్రభుత్వం నామినేట్ చేసింది. దీంతో రాష్ట్రపతిని స్వాగతించడం మొదలు సాగనంపడం వరకు ముర్ము వెంట సీతక్క ఉన్నారు.

**నల్సార్ కోర్సులు భేష్..**

నల్సార్ యూనివర్సిటీలో కృత్రిమ మేధ (ఏఐ)ను ఒక అధ్యయనాంశంగా గుర్తించటం పట్ల రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. అలాగే, వర్సిటీలో జంతు న్యాయ కేంద్రం ఏర్పాటు తనకెంతో సంతోషం కలిగించిందని, దాదాపు రెండు దశాబ్దాల క్రితం తాను ఒడిసా రాష్ట్ర మత్స్యజంతు వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేసిన రోజుల నాటి అనుభవాలను తనకు ఈ కేంద్రం మరోసారి గుర్తుకుతెచ్చిందని ముర్ము పేర్కొన్నారు.

# 50 లక్షల సభ్యత్వం చేయాల్సిందే

- లోక్‌సభ ఎన్నికల్లో 77 లక్షల ఓట్లొచ్చాయి
- కేవలం 9 లక్షల సభ్యత్వం మాత్రమే చేస్తారా..?
- రాష్ట్ర బీజేపీ నేతలకు జేపీ నడ్డా క్లాస్
- స్థానిక సమస్యలపై పోరాడాలని సూచన



**వారధి, స్టేట్ బ్యూరో:**

గత లోక్ సభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి 77 లక్షల ఓట్లు రాగా, 8 ఎంపీ సీట్లు వచ్చాయని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా వెల్లడించారు. 77 లక్షల ఓట్లు వచ్చినప్పుడు రాష్ట్రంలో మనకు 50 లక్షల సభ్యత్వం కష్టమేమీ కాదన్నారు. బేగంపేటలో జరిగిన బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... పదిహేను రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలన్నారు. 50 లక్షల టార్గెట్ పెట్టుకున్నప్పటికీ, అంతకుమించి చేయాలన్నారు.అన్ని వర్గాలను కలిసి సభ్యత్వం తీసుకోవాలని జేపీ నడ్డా సూచించారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయన్నారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని, అప్పుడే ప్రజలు మన వైపు ఉంటారని హితబోధ చేశారు. ఆయన పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, గత ఎన్నికల్లో పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో హైదరాబాదులో సమావేశమయ్యారు.

**విభేదాలు లేకుండా పనిచేయాలి..**

నేతల మధ్య విభేదాలు లేకుండా సమన్వయంతో సభ్యత్వ నమోదు చేయాలని ఆదేశించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపైన అరా తీసినట్లుగా సమాచారం. అంతకు ముందు హైదరాబాద్ చేరుకున్న జేపీ నడ్డాకు కేంద్ర మంత్రి బండి సంజయ్, పార్టీ ముఖ్యనాయకులు ఘన స్వాగతం పలికారు. ఆయనతో బండి సంజయ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీ సభ్యత్వ నమోదు, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. కాగా హైదరాబాద్‌కు ఇటీవలే బీజేపీ సభ్యత్వ నమోదు ఇంఛార్జి అభయ్ పాటిల్ సందర్శించారు. బీజేపీ సభ్యత్వ నమోదుపై ఆయన పార్టీ శ్రేణులతో చర్చించారు.

# పేదల కన్నీళ్లపై అభివృద్ధా..?

**తురువాయి భాగం**

సెల్ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ, మూసీపై అఖిల పక్షం సమావేశం తర్వాత ముందుకెళ్లాలని ప్రభుత్వానికి సూచించారు. కేసీఆర్ పాలనలో ప్రజలను ఇబ్బందిపెట్టలేదని గుర్తు చేశారు. హైడ్రా తన ఇంటిని కూల్చుతుందేమోనన్న భయంతో ఆత్మహత్య చేసుకున్న బుచ్చమ్మ ఆత్మహత్య ప్రభుత్వం చేసిన హత్యేనని ధ్వజమెత్తారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న అంశంపై దృష్టి పెట్టాలన్నారు. ప్రజలు రోగాల బారిన పడుతున్నప్పుడు వాటిపై దృష్టి పెట్టే ఆలోచన సీఎంకు లేదని విమర్శించారు. పేదల ఇళ్లు కూల్చి మూసీపై పెద్ద భవనాలకు అనుమతి ఇస్తామంటున్నారంటూ ప్రశ్నించారు. అందుకే బాధితులకు రక్షణ కవచంలాగా బీఆర్ఎస్ ఉంటుందని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ లీగల్ బృందం బాధితులకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు. హైడ్రా ప్రజల నెత్తిన హైడ్రోజన్ బాంబులా తయారైందని విమర్శించారు. 'మా ఎమ్మెల్యేల బృందంతో బాధితుల ఇళ్లను సందర్శిస్తాం. బీఆర్ఎస్ లీగల్ సెల్ నుంచి బాధితులకు సాయం అందిస్తాం. ప్రభుత్వానికి పేదల ఆశీర్వాదాలు ఉండాలి, వారి గోసలు కాదు. హైదరాబాద్ ఖ్యాతిని రేవంత్ దెబ్బ తీస్తున్నారు. మీ సోదరుడికి నోటీసులు ఇచ్చి పేదల ఇంటికి బుల్డోజర్లా? అఖిలపక్ష సమావేశం నిర్వహించి మూసీపై ముందుకెళ్లాలి. పేదల కన్నీళ్లపై అభివృద్ధి చేయడం ఏంటి?.' అని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు ప్రశ్నించారు.

**మేం ఎలా బతకాలి సార్..**

'ఆంధ్ర నుంచి వచ్చి పదేండ్ల క్రితం హైదరాబాద్‌లో ఇల్లు కట్టుకున్నాం. ఇప్పుడు ఉన్నట్టుండి వచ్చి బఫర్ జోన్‌లో ఉంది కూలకొట్టేస్తాం అంటున్నారు. ఇంకా పదేండ్లు ఈఎంఐలు ఉన్నాయి. ఈఎంఐ కట్టకపోతే మా మీదే కేసు వేస్తామని అంటున్నారు. మాకు ఏం చేయాలో కూడా అర్థం కావట్లేదు. అని ఓ బాధితురాలు కంటతడి పెట్టుకున్నారు. ఉమ్మడి ఏపీలోనే తమకు నిర్మాణానికి సంబంధించిన అన్ని పర్మిషన్లు ఇచ్చారని బాధితులు వెల్లడించారు. ఇప్పుడు సడెన్‌గా కూల్చేస్తామనడం సరికాదని అంటున్నారు. తమకు పర్మిషన్లు ఇచ్చింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వమే కదా అని ప్రశ్నించారు. అధికారులు, ప్రభుత్వ పెద్దలతో మాట్లాడిన ఎటువంటి ప్రయోజనం లేదని.. బీఆర్ఎస్ నేతలకు తమ గోడును వెల్లబోసుకునేందుకు ఇక్కడకు వచ్చామని చెప్పారు. ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడితే తాము కష్టపడి సంపాదించిన జీతం ఇచ్చేందుకు రెడీగా ఉన్నామని.. ఇలా అక్రమంగా ఇండ్లు కూల్చేయటం మాత్రం సరి కాదని వాపోయారు. హైడ్రా అధికారులు తమ నిర్మాణాలు ఎప్పుడు కూలుస్తారో అని నిద్ర కూడా లేకుండా కాలం వెల్లదీస్తున్నామని కన్నీరు పెట్టుకున్నారు. వారి ఆవేదన విన్న హరీష్ రావు సైతం కంటతడి పెట్టుకున్నారు. అనంతరం హైడ్రా బాధితులకు ధైర్యం చెప్పిన హరీష్ రావు.. తమ ఎమ్మెల్యేల బృందంతో బాధితుల ఇళ్లను సందర్శిస్తామని అన్నారు.

# ఎనిమిదో తరగతి విద్యార్థినిపై అత్యాచారం



**మొదటిపేజీ తరువాయి**

పెట్టుకొని గది లోపలే ఉండిపోయాడు. తలుపులు తీయకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు వెంటనే సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకొని విచారణ చేస్తున్నారు. బాలికను వెంటనే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వాసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు చేశారు. ఈ ఘటనకు నిరసనగా ఈరోజు బూరుగూడ గ్రామస్థులు, విద్యార్థులు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన చేపట్టారు.

# మమ్మీ, డాడీ కల్చర్ మనకొద్దు.. మమ్మీ అంటే దెయ్యం.. డాడీ అంటే గాడిద

**తురువాయి భాగం**

అని మాట్లాడారు. మమ్మీ, డాడీ కల్చర్ మనకొద్దు... అమ్మానాన్నే ముద్దు అంటూ సూచించారు. ర్యాంకుల కోసం బట్టీ చదువులకే ఎక్కువ గౌరవమెందుకు అన్నారు. తానూ కరీంనగర్ శిశు మందిర్ పాఠశాల విద్యార్థినేనని.. ఘోష్ ప్రముఖ్ గా ఇక్కడికి వచ్చి బహుమతి గెలుచుకున్న రోజులు గుర్తొస్తున్నాయన్నారు. తల్లిదండ్రులను గౌరవించాలనుకుంటే అమ్మ, నాన్న అని పిలవాలని అన్నారు. డబ్బు సంపాదనలో పడి కొందరు తల్లిదండ్రులను కూడా మర్చిపోయి వృద్ధాశ్రమానికి పరిమితం చేస్తున్నారన్నారు. దీనికి కారణం పాశ్చాత్య సంస్కృతేనని మండిపడ్డారు. ఈ తరుణంలో మాతృ, పితృ వందన కార్యక్రమాలు నిర్వహిస్తూ తల్లిదండ్రులపట్ల గౌరవ భావాన్ని పెంచుతున్న ఏకైక విద్యా సంస్థ శిశు మందిర్ మాత్రమేనని తెలిపారు.

**హైడ్రాతో కాంగ్రెస్ తలగొక్కుంటోంది..**

హైడ్రా పేరుతో కాంగ్రెస్ పార్టీ తల గోక్కుంటోందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. మూసీ సుందరీకరణ పేరుతో నది చుట్టపక్కలున్న పేద హిందువుల ఇండ్లను కూల్చివేసేందుకు కాంగ్రెస్ సిద్ధమైందన్నారు. మలక్ పేట రేసు కోర్సు నుండి ముసారాంబాగ్ వరకు మూసీ స్థలాలను ఓవైసీ అనుచరులు కబ్జా చేసుకున్నారని, వాటిని టచ్ చేసే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉందా? అని ప్రశ్నించారు. పేదల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పనైపోయిందని, హైడ్రాతో పాటు 6 గ్యారంటీలు, మాజీ సర్పంచులకు బిల్లుల అంశాలే కాంగ్రెస్ పార్టీకి కొరవి పెట్టబోతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏళ్ల తరబడి అన్ని అనుమతులు తీసుకుని, పన్నులు కడుతూ, బ్యాంకులోన్లు తీసుకుని ఇండ్లు కట్టుకుంటే కూల్చి వేయడం ఎంత వరకు కరెక్ట్? హైడ్రా కూల్చివేతల వల్ల ప్రజలు కారుస్తున్న కన్నీళ్లు మీకు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. యాగూడలో దళిత సోదరులుండే ఇండ్లను కూల్చడానికి హైడ్రా వెళుతుంది, చాదర్ ఘాట్ లో ఉండే హిందువుల ఇండ్ల వద్దకు పోయి కూలగొడతామని బెదిరిస్తుంది కానీ.. ఎంఐఎం గూండాలు, వాళ్ల వర్గం వాళ్లు మూసీని చెరబట్టి కట్టుకున్న ఇండ్లను, షెడ్లను, బిల్డింగులను ఎందుకు టచ్ చేయడం లేదు? ఒవైసీని టచ్ చేసే దమ్ముందా? కనీసం మూసీ వెంట ఉన్న ముస్లిం ఇండ్లను కూల్చే దమ్ముందా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ సుందరీకరణ పెద్ద బోగస్ అని, గత 30 ఏళ్ల నుండి ఈ మాటలు వింటూనే ఉన్నా ఇప్పటివరకు జరిగింది లేదని బండి సంజయ్ అన్నారు. జీతాలకే పైసల్లేక అల్లాడుతున్న ఈ ప్రభుత్వం 6 గ్యారంటీలను అమలు చేయకుండా చేతులెత్తేసింది. అట్లాంటిది మూసీ సుందరీకరణకు లక్షన్నర కోట్లు ఎక్కడి నుండి తీసుకొస్తారు? కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్ష కోట్లు ఖర్చు చేసి జనం నెత్తిన శఠగోపం పెట్టాడు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసీ ప్రక్షాళన పేరుతో మరో లక్షన్నర కోట్ల అప్పు తెచ్చి జనం నడ్డి విరిచేందుకు సిద్ధమైందని కేంద్ర మంత్రి ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్‌కు పట్టిన గతే కాంగ్రెస్ పార్టీకి పట్టడం ఖాయమన్నారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎన్నికలకు సిద్ధమా? అని సవాల్ చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ మంచి విజయం సాధిస్తుందన్నారు.



# ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో సవరించాలి

**జాక్టో చైర్మన్ రాజగోపాల్ గౌడ్ డిమాండ్**

**వారధి న్యూస్, మెదక్:** ఉపాధ్యాయుల సర్దుబాటు (వర్క్ అడ్జస్ట్మెంట్) సంబంధిత జీవో నెంబర్ 25ని సవరణ చేయాలని ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి (జాక్టో) చైర్మన్ రాజగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు.నిజాంపేట్ మండలంలోని నందిగామ, కల్వకుంట్ల, నార్లపూర్, చల్మెడ, నిజాంపేట్, నస్కల్ పాఠశాలల్లో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. భోజన విరామ సమయంలో వారు నిరసన తెలిపారు.విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని విడుదలైన జీవో నెంబర్ 25 శాస్త్రీయంగా లేదని ఆయన పేర్కొన్నారు. 11 నుంచి 60 వరకు విద్యార్థులకు కేవలం ఇద్దరు ఉపాధ్యాయులే బోధించడం అనేది విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేయటానికి సహాయపడుతుందని విమర్శించారు. తరగతి గదికి ఒక ఉపాధ్యాయుడిని ఏర్పాటు చేసి బోధిస్తే విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుతుందన్నారు.

కొత్త డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయులను నింపుతామని, మరోవైపు డీఎస్సీ 2008లో క్వాలిఫై అయిన అభ్యర్థులకు ఉద్యోగాలు ఇస్తామని చెబుతూ, ఉపాధ్యాయ పోస్టులను హేతుబద్ధీకరించడం ఎలా సాధ్యమవుతుందనే ప్రశ్న raised చేశారు.జీవో నెంబర్ 25 ద్వారా హేతుబద్ధీకరించితే ఉపాధ్యాయులందరిని ఎక్కడ ఉంచుతారని ఆయన ప్రశ్నించారు. ఈ అంశంపై విద్యాధికారులు ఆలోచించకుండానే, ఉపాధ్యాయ సంఘాలతో చర్చలు లేకుండా జీవోలు విడుదల చేయడం జాక్టో ఖండించింది.గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సీనియార్టీని గుర్తించకుండా ఎంఎన్ఓలు ఉన్న వారందరిని మండల విద్యాధికారిగా ఇన్చార్జి బాధ్యతలు ఇవ్వడం పై కూడా వారు నిరసన తెలియజేశారు. ప్రతి మండలానికి ఒక పూర్తి స్థాయి ఎంఈఓ నియమించటాన్ని హర్షిస్తున్నామని, దీనిలో ప్రధానోపాధ్యాయుల సీనియార్టీని పాటించి, సీనియర్ ప్రధానోపాధ్యాయులకు ఎంఈఓలుగా బాధ్యతలు అప్పగించాలని జాక్టో ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పోచయ్య, జిల్లా నాయకులు నరేష్, సతీష్, మండలాల బాధ్యులు శ్రీకాంత్, నర్సిములు, ఎల్లం, జహీర్ తదితరులు పాల్గొన్నారు.



## శివం రోడ్ లో కుంగిన రోడ్డు

- గుంతలో ఇరుక్కుపోయిన టిప్పర్ వాహనం
- ట్రాఫిక్ జామ్

**వారధి న్యూస్, హైదరాబాద్:** అంబర్పేట్ నియోజకవర్గం శివం రోడ్ ఆజాం కాంప్లెక్స్ వద్ద ప్రధాన రహదారి పై కుంగిపోయింది. అటువైపుగా వెళ్తున్న టిప్పర్ వాహనం ఆ గుంతల ఇరుక్కుపోయింది. దీంతో భారీ ట్రాఫిక్ స్తంభించి , వాహనదారులకు ఇబ్బంది ఏర్పడింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, స్థానిక కార్పొరేటర్ పరిశీలించిన సమీక్షించి సమస్యను పరిష్కరించి, ట్రాఫిక్ ను మళ్ళించారు.



## లోక్ అదాలత్‌లో 18,168 కేసులు పరిష్కారం

- జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు
- కేసుల నుండి కక్షిదారులకు పూర్తిస్థాయి విముక్తి లభించింది

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో**నాగర్ కర్నూల్ జిల్లా 3వ జాతీయ లోక్అదాలత్‌లో జిల్లా వ్యాప్తంగా 18,168 కేసులు పరిష్కరించి రూ. 38 లక్షల 47 వేల 389 రూపాయలను మొత్తం కక్షిదారులకు చెల్లించినట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు తెలిపారు. జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా నాగర్ కర్నూల్, కల్వకుర్తి, అచ్చంపేట, కొల్లాపూర్ కోర్టు స్థానాలలో 10 బెంచీలు ఏర్పాటు చేసి మూడవ జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి రాజేష్ బాబు మాట్లాడుతూ....3వ జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని రాజీమార్గం ద్వారా కేసులు పరిష్కరించుకున్నారన్నారు.అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సబిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మౌనిక, మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి మమతా రెడ్డి, రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి శ్రీనిధి, న్యాయవాదులు, పోలీసులు, బ్యాంకు, ఇన్సూరెన్స్ అధికారుల సమక్షంలో ఇరుపక్షాలు రాజి పడ్డ కేసులను పరిష్కరించడం జరిగిందని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కారమైన కేసులనుంచి కక్షిదారులకు పూర్తిస్థాయిలో నేడు విముక్తి లభించిందని జిల్లా జడ్జి తెలిపారు. సీనియర్ సివిల్ జడ్జి సబిత మాట్లాడుతూ... భార్యాభర్తల తగాదా కేసులు సుదీర్ఘంగా వారితో చర్చించి రాజీ కుదిర్చినట్లు ఆమె వెల్లడించారు. లోక్ అదాలత్ ద్వారా పరిష్కార మార్గంలో అత్యంత పారదర్శకంగా ఉంటుందని తెలిపారు. రాజీమార్గమే ప్రతి ఒక్కరికి రాజా మార్గమని ఆమె తెలిపారు.జిల్లా వ్యాప్తంగా ఆయా కోర్టుల న్యాయమూర్తుల సమక్షంలో కేసుల పరిష్కారం నిర్వహించడం జరిగిందని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కక్షిదారులు, జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, పోలీసులు బ్యాంక్ అధికారులు ఎక్సైజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా వెల్కమ్ పార్టీ వేడుకలు

**వారధి న్యూస్, నాగర్ కర్నూల్ బ్యూరో** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలో స్థానిక ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాలలో వెల్కమ్ పార్టీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ సెకండ్ ఇయర్ మరియు థర్డ్ ఇయర్ విద్యార్థులు కళాశాలలో నూతనంగా చేరిన ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు స్వాగత ఉత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం కార్యక్రమంలో ఫస్ట్ ఇయర్ విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు పుష్పగుచాలతో స్వాగతం పలికి ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు అలరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా మాట్లాడుతూ ఇలాంటి వేడుకలు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని సృష్టించడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులు అందరూ కూడా ఐకమత్యంగా ఉండి మంచిగా చదువుకొని కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అనంతరం కళాశాలలో జరుగుతున్నటువంటి కార్యక్రమాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఆంజనేయులు, వనిత, కోదండరాములు ,ఉమాదేవి, రామకృష్ణ, దశరథం ,ముజఫర్, రాఘవేందర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## శాంతిని భద్రతల పర్యవేక్షణలో రాజీ పడవద్దు

- అచ్చంపేట డి.ఎస్.పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**శాంతి భద్రతల పర్యవేక్షణలో రాజీ పడవద్దని జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ శనివారం అచ్చంపేట డిఎస్పి కార్యాలయాన్ని తనిఖీ చేశారు. వార్షిక తనిఖీలో భాగంగా అచ్చంపేటలోని డిఎస్పీ కార్యాలయమును పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. అదేవిధంగా అచ్చంపేట పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడారు. ఇట్టి కార్యక్రమంలో అచ్చంపేట డిఎస్పి పి శ్రీనివాస్, అచ్చంపేట సిఐ జి రవీందర్, అమ్రాబాద్ సి ఐ శంకర్, మరియు అచ్చంపేట డివిజన్ పరిధిలోని అయ్యా పోలీస్ స్టేషన్లో ఎస్ఐలు పాల్గొన్నారు.





## నారాయణ స్కూల్లో జేఈఈ అడ్వాన్స్ పరీక్షలో అద్భుత ప్రదర్శన

**వారధి న్యూస్, వనపర్తి :**వనపర్తి జిల్లా కేంద్రంలోని స్థానిక నారాయణ స్కూల్లో జేఈఈ అడ్వాన్స్ పరీక్షలు నిర్వహించబడినాయి. పరీక్షలో అత్యధిక మార్కులు సాధించిన 68 మంది విద్యార్థులకు శనివారం రోజు మెడల్స్, సర్టిఫికెట్లు అందించి అభినందించారు..ప్రత్యేకంగా, ఏడవ తరగతి విద్యార్థిని శ్రీనిజ 222 మార్కులతో అద్భుతమైన ప్రదర్శన కనబరిచింది. శ్రీనిజ తల్లి దండ్రులను శాలువతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణ పాఠశాల యాజమాన్యం, జీఎం, డీజీఎం, ఏజీఎం, ప్రిన్సిపల్, ఏడి, ఏవో, కోఆర్డినేటర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.



## గాంధీ ఆసుపత్రిలో మందుల కొరత ఉంది

- ప్రైవేట్ మెడికల్ షాప్ లో మందుల కోసం బారులు తీరిన రోగులు

**మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడి**

**వారధి న్యూస్, హైదరాబాద్ :** గాంధీ ఆసుపత్రిలో మందుల కొరత ఉందని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. సికింద్రాబాద్ గాంధీ హాస్పిటల్ వద్ద ఆయన పేషంట్లతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో అతిపెద్ద ఆస్పత్రి గాంధీలో పారాసిటమాల్ , గ్యాస్ కు సంబంధించిన మందుల కొరత ఉందని పేర్కొన్నారు. కటిక నిరుపేదలు వచ్చే గాంధీ ఆసుపత్రిలో రోగులకు మందులు ఇవ్వకపోవడంతో అక్కడే ఉన్న ప్రైవేట్ మెడికల్ షాపులో అప్పు చేసి మందులు కొంటున్న వైనం నా కనులారా చూశానని మాజీ మంత్రి హరీష్ రావు వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గాలి మాటలు చెప్పి ప్రభుత్వం గతనెక్కిందని అన్నారు . ఇప్పుడైనా మేలుకొని గాంధీ ఆస్పత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.




## గణనీయంగా పెరుతున్న చైల్డ్ లేబర్స్

- బాల కార్మికుల నిర్మూలనకు చర్యలు చేపట్టండి.!
- శ్రమ దోపిడీ నుండి విముక్తి కల్పించాలని ప్రజలూ విజ్ఞప్తి.



**వారధి న్యూస్, షాద్ నగర్:**షాద్ నగర్ నియోజకవర్గ వ్యాప్తంగా బాల కార్మికులు గణనీయంగా పెరుగుతూ వస్తుంది. ఆయా పరిశ్రమలు, కర్మ గారాలు, కిరాణా దుకాణాలు, ఇటుక బట్టీలు వంటి అనేక రంగాలలో బాల కార్మికులు పనిచేస్తున్నారు. చదువుకునే వయసులో శ్రమ దోపిడీకి గురవుతున్నారు. కొందరు కుటుంబంలోని ఆర్థిక స్థితిగతుల కారణంగా పట్టణంలోని పూట గడవడం కోసం యువకులు విద్యాభ్యాసం మధ్యలో మానేసి పనులు చేస్తున్నారు.తల్లిదండ్రులకు పోషణ కోసం వారి భవిష్యత్తు ఆగం అయిపోతున్న సంగతిని మర్చిపోతున్నారు. విద్యతోనే పేదరికం తొలగిపోతుందన్న విషయాన్ని గ్రహించలేకపోతున్నారు.

**అధికారుల పర్యవేక్షణ ఎక్కడ.?**

షాద్ నగర్ నియోజకవర్గం వ్యాప్తంగా గత కొంతకాలంగా గణనీయంగా పెరుగుతూ వస్తుంది. దీనిపై ప్రభుత్వ అధికారులు పర్యవేక్షణ లేకపోవడంతో మరింత పెరిగిందని ప్రజలు ఆరోపిస్తున్నారు. కొందరు కుటుంబం స్థితిగతులు పరిస్థితుల ప్రభావంతో అతి చిన్న వయసులోనే విద్యను మధ్యలో ఆపేసి ఆయా విధులలో కార్మికులుగా మార్చేసి కుటుంబ పోషణకు జీవనాధారంగా నిలుస్తున్నారు. వారి భవిష్యత్తు గురించి ఏమాత్రం ఆలోచించడం లేదు. పాలకులు మారిన బాల కార్మికుల నియంత్రణ పై ఇలాంటి చర్యలు చేపట్టడం లేదు. దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వ హయంలో బాల కార్మికులను గుర్తించి కార్మికుల చెర నుండి కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

**అసలు బాల కార్మికుల చట్టం ఏచెబుతుంది.**

1986 లో బాల కార్మిక (నిషేధ నియంత్రణ) చట్టం అమల్లోకి వచ్చింది. ఈ చట్టం 14 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను నియమించడం ప్రమాదకర పరిస్థితుల్లో పనిచేయడాన్ని నిషేధించింది. 0614 మైనర్లు వివిధ సంస్థల్లో పనిచేస్తే అ నిర్వాకులపై లేబర్ ఆఫీస్ అధికారులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారు.




## నాగర్ కర్నూల్ జిల్లా ఏఆర్ పోలీసులకు పోలీస్ ధర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** నాగర్ కర్నూల్ జిల్లా ఏఆర్ హెడ్ క్వార్టర్ పోలీస్ పరేడ్ మైదానంలో ఆర్ముడు రిజర్వ్ పోలీస్ ఆఫీసర్లకు పోలీస్ ధర్బార్ ను శనివారం జిల్లా ఎస్పీ నిర్వహించారు , ఈ పోలీస్ దర్బార్ లో భాగంగా నాగర్ కర్నూల్ ఆర్మ్మర్ రిజర్వ్ పోలీసుల యొక్క వినతులను స్వీకరించారు, వారికి నాతోటి అయ్యే పనులు అన్ని ఎలాంటి ఆలస్యం చేయకుండా చేస్తామని హామీ ఇచ్చారు , మీకు ఎలాంటి సమస్యలు ఉన్న నాకు ప్రత్యేకంగా కూడా సంప్రదించవచ్చని నాగర్ కర్నూల్ జిల్లా ఆర్మ్మర్ రిజర్వ్ పోలీసులకు దిశానిర్దేశాలు చేశారు , మీ వెల్ఫేర్ కి సంబంధించి జిల్లా ఎస్పీ తరఫునుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు , ఈ కార్యక్రమంలో ఎస్పి టిఏ భరత్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ మాకు అన్ని విధాల మంచి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ జిల్లా ఎడిడిఎల్ఎస్పీ సిహెచ్ రామేశ్వర్ , ఏఆర్ అడిషనల్ ఎస్పీ భరత్ , నాగర్ కర్నూల్ డిఎస్పీ శ్రీనివాస్, డిపిఓ అకౌంటెంట్ ఆఫీసర్ కృష్ణయ్య , ఆర్ ఐ జగన్ ,ఆర్ఎస్ఐ గౌస్ పాషా, కళ్యాణ్ తో పాటు దాదాపుగా 150 మంది ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబర్ 3 నుంచి ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పరీక్షలు

- డీఈఓ గోవిందరాజులు



**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:**తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ సప్లమెంటరీ పరీక్షలను అక్టోబర్ 3 నుంచి అక్టోబర్ 9 వరకు నిర్వహించనున్నట్లు డీఈఓ గోవిందరాజులు శనివారం సాయంత్రం ఓ ప్రకటనలో తెలిపారు.తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్ఎస్సి, ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలను నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో పరీక్ష కేంద్రాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.ఓపెన్ స్కూల్ సప్లమెంటరీ పదో తరగతి పరీక్షలకు నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 130 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలకు నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 170 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు డిఇఓ తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ 16వ తేదీ నుండి అక్టోబర్ 23వ తేదీ వరకు నిర్వహించే ప్రాక్టికల్ పరీక్షలు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 వరకు, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తామని తెలిపారు. పదోతరగతి, ఇంటర్ విద్యార్థులకు ఆయా షెడ్యూల్‌లోనే పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు.ఆయా మండలాల ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ల వద్ద ఉన్న హాల్ టికెట్లను తీసుకోవాలని సూచించారు.మరిన్ని వివరాలకై నాగర్కర్నూల్ జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్ సంప్రదించాలని కోరారు.

## తార్నాక ఫ్లైఓవర్ పైన ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి

- తార్నాక నుండి సీతాఫల్ మండి కి రావడానికి ప్రాణాలు గుప్పట్లు లో
- కంటి రెప్పపాటు సమయం అదమరుస్తే ప్రాణాలు గాలిలో కలుస్తాయి
- స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి





**వారధి న్యూస్, హైదరాబాద్ :** సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక పెట్రోల్ బంక్ చౌరస్తా లో పాదాచారులు నిత్యం వందల సంఖ్యలో ఫ్లైఓవర్ కింది నుండి ఆర్టీసీ హాస్పిటల్ వైపు వెళుతున్న ప్రధాన రోడ్డు లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలని విన్నవించుకున్నారు . ప్రతి రోజు వందల సంఖ్యలో వారాసిగూడ, సీతాఫల్మండి నుండి తార్నాక, హబ్సిగూడ, ఉప్పల్, ఎల్బీనగర్, వెళ్ళటానికి తార్నాక ఫ్లైఓవర్ కింది వెళ్లాల్సి వస్తుంది. ఈ ఫ్లైఓవర్ కింద నుంచి వెళ్లడానికి పాదాచారల కు భయమేస్తుందని తెలిపారు.

హై స్పీడ్ తో వచ్చే వాహనాలను చూస్తుంటే ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని ఆర్టీసీ హాస్పిటల్ నుండి తార్నాక వైపు వెళ్లాల్సి ఉండడంతో ప్రతి రోజు గండం గా మారిందని తెలిపారు. బస్సుకు వెళ్లేవారు చౌరస్తా దాటటానికి ఫ్లైఓవర్ కింది నుంచి ప్రతి రోజు ఉదయం స్కూలుకు వెళ్లే విద్యార్థులు, కాలేజీకి వెళ్లే యువతీ యువకులు, జాబుకు వెళ్లే మహిళలు , వృదులు ఉన్నారు. ఈ ఫ్లైఓవర్ కిందిని నుండి అటు నుంచి ఇటు వెళ్లాలంటే ఒక సాహసమేని చెప్పొచ్చని అంటున్న పాదాచారులు. స్థానిక ఎమ్మెల్యే చొరవ తీసుకొని ఆర్టీసీ హాస్పిటల్ నుండి తార్నాక పెట్రోల్ బంక్ వరకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే పాదాచారుల ప్రాణాలు కాపాడిన వారవుతారుని తెలిపారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక జాబుకు వెళ్లే సమయం లో తొందర, తొందరగా రోడ్డు దాటుతున్న సమయంలో స్పీడ్ తో వచ్చే వాహనాలు యాక్సిడెంట్ జరిగిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వారు వెల్లడించారు. ఈ చౌరస్తాలో పాదాచారులు కంటి రెప్పపాటు సమయం అదమరుస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంత పెద్ద చౌరస్తాలో పాదాచారులకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేకపోవడంతో ప్రతి రోజు యమగండం గా ఉందని తెలిపారు . ఈ ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మిస్తే ఎంతోమంది విద్యార్థులకు, మహిళలకు, వృద్ధులకు , భయం లేకుండా నడవడానికి వీలుంటుందని వెల్లడించారు.

విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com





# "200 గ్రా. ల బంగారం "తో చీర

- సిరిసిల్ల చేనేత కళాకారుల అద్భుతం

**వారధి న్యూస్, హైదరాబాద్ :** తెలంగాణ చేనేత కళాకారులు గతంలో అగ్గిపెట్టెలో పట్టే చీరను తయారుచేసి అద్భుతం సృష్టించిన విషం తెలిసినదే. ఈసారి 200 గ్రాముల బంగారంతో చీరలు తయారుచేసి మరో అద్భుతాన్ని ఆవిష్కరించిన సిరిసిల్లకు చెందిన విజయ్ కుమార్ మరో అద్భుతాన్ని సృష్టించాడు. ఒక ప్రముఖ వ్యాపారి కూతురు పెళ్లి 200 గ్రాము గోల్డ్ తో ఈ చీరను మగ్గంపై తయారు చేశానని వెల్లడించారు. ఈ బంగారు చీర కోసం 12 రోజులు శ్రమించాల్సి వచ్చిందని తెలిపారు. ఈ చీర 49 ఇంచుల వెడల్పు , 5.50 మీ. ల పొడవు నూలుతో కలిపి 800 గ్రాము ఉందని, తయారీకి 18 లక్షల రూపాయలు ఖర్చు అయిందని సిరిసిల్ల చేనేత విజయ్ కుమార్ తెలిపారు.

# సీఎం స్వంత గ్రామంలో రానున్న వారం రోజుల్లో పనులు పూర్తి చేయాలి

- కలెక్టర్ బదావత్ సంతోష్

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన వంగూరు మండలం కొండారెడ్డిపల్లిలోజరుగుతున్న అభివృద్ధి చివరి దశ నిర్మాణ పనులను అత్యంత వేగంగా రానున్న వారం రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్బదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం వివిధ శాఖల అధికారులతో కలిసి కొండారెడ్డిపల్లిలో పర్యటించి లైబ్రరీ, పాలశీతలీకరణ కేంద్రం, గ్రామ పంచాయతీ, బీసీ కమ్యూనిటీ హాల్, వెటర్నరీ హాస్పిటల్, రైతు వేదికలో జరుగుతున్న పనులను పరిశీలించి, పనుల పురోగతి వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ముఖ్యమంత్రి పర్యటన కోసం హెలిపాడ్ స్థలాన్ని సైతం కలెక్టర్ పరిశీలించారు. అనంతరం అధికారులు, కాంట్రాక్టర్లతో కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ భవన్లో సమావేశం నిర్వహించారు.



**ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..**

రోడ్ల విస్తరణ, లైటింగ్, సోలార్ విద్యుత్ వంటి అభివృద్ధి పనులను రానున్న పనులను వెంటనే పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్మాణాల వారీగా అధికారులను కాంట్రాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనుల్లో ఏ ఏ దశలో ఏ పనులు జరుగుతున్నాయని, వాటిని రానున్న ఎన్ని రోజుల్లో పూర్తి చేస్తారన్న విషయాలను కలెక్టర్ ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. చివరి దశలో కొనసాగుతున్న నిర్మాణ పనులన్నీటిని అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన సోలార్ విద్యుత్ పనులను రేపటి నుంచి అన్ని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు గ్రామంలోని ప్రతి ఇంటి పైకప్పు పై సోలార్ ప్లేట్ల బిగింపు పనులను ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. అభివృద్ధి పనులన్నీ దసరా లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.దసరా నాటికి కొండారెడ్డిపల్లి గ్రామం రాష్ట్రంలోనే ఒక మోడల్ గ్రామంగా తీర్చిద్దాలని కలెక్టర్ సూచించారు.అదేవిధంగా గ్రామంలో కొనసాగుతున్న దేవాలయ పనుల పురోగతి తదితర వివరాలపై కలెక్టర్ ఆరా తీశారు.దసరా పండుగ రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామంలోని అభివృద్ధి పనులను ప్రారంభిస్తారని, అందుకు అనుగుణంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసే అభివృద్ధి నిర్మాణ పనులను పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవ సహాయం, కొండారెడ్డిపల్లి అభివృద్ధి పనుల నోడల్ అధికారి డాక్టర్ జి వి రమేష్, పిడిడిఆర్డిఏ చిన్న ఓబులేసు, జిల్లా విద్యుత్ శాఖ అధికారి వెంకటేశ్వర్లు, కల్వకుర్తి ఆర్డీవో శ్రీను, వంగూరు మాజీ జెడ్పిటిసి కెవిఎన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కొండారెడ్డిపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.




# భారత స్వాతంత్ర ఉద్యమ కీర్తి పతాకం భగత్ సింగ్

- భారత గడ్డపై ఆంగ్లేయుల పెత్తనం ఏంటని ఎదురు తిరిగిన ధీరశాలి.
- భగత్ సింగ్ ఆశయాలను కొనసాగిద్దాం
- కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర నాయకుడు బుడ్డా నరసింహ ముదిరాజ్.
- ఎలికట్టలో ఘనంగా భగత్ సింగ్ జయంతి వేడుకలు

**వారధి న్యూస్, షాద్ నగర్:** భారత స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ కీర్తి పతాకమని కాంగ్రెస్ ఫిషర్మెన్ కమిటీ రాష్ట్ర నేత, యువ నాయకుడు, ఎలికట్ట గ్రామ మాజీ వార్డు సభ్యుడు బుడ్డా నరసింహ ముదిరాజ్ కొనియాడారు. భారత గడ్డపై ఆంగ్లేయుల పెత్తనమేంటంటూ అడుగడుగున ఆంగ్లేయుల గుండెల్లో నిద్రపోయిన పోరాటయోధుడు, ధైర్యశాలి భగత్ సింగ్ అని వివరించారు. భగత్ సింగ్ జీవిత చరిత్ర నేటి యువతకు ఆదర్శమని ఆయన జీవిత పోరాటాన్ని ధైర్య సాహసాలను ఉనికి పుచ్చుకొని సమసమాజ స్థాపనలో భాగస్వామ్యం అవుతామని పిలుపునిచ్చారు. భారత దేశంలోని సంపదలను కొల్లగొడుతూ భారతీయులపై విచక్షణారహితంగా వ్యవహరిస్తున్న ఆంగ్లేయుల తీరును ఎంతో ధైర్యంగా తన రచనల ద్వారా ఎండగడుతూ ఢిల్లీ నడిగడ్డపై ఎర్ర కాగితాలను చల్లి దేశ ప్రజల్లో విప్లవ చైతన్యాన్ని రగిలించారని దేశ స్వతంత్ర ఉద్యమంలో తనదైన శైలితో వ్యవహరించి ఆంగ్లేయులపై ప్రజల్లో తిరుగుబాటు చైతన్యాన్ని ప్రేరేపించిన మహావీరుడుని కొనియాడారు. స్వాతంత్రం అంటే అధికార మార్పిడి మాత్రమే కాదు అని అందరికీ విద్య ఉద్యోగం వైద్యం స్వేచ్ఛ సమానత్వం అంటూ ఉరుకొయ్యను ముద్దాడిన త్యాగశీలి భగత్ సింగ్ అని త్యాగానికి మరో పేరే ఈ మహనీయుడని కొనియాడారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే నేటి మన స్వేచ్ఛ స్వతంత్ర భారత మని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సాయి ప్రసాద్ యాదవ్, మాజీ వార్డు మెంబర్ బైరమోని మల్లేష్, నారం రాంరెడ్డి, ఎండి యూసుఫ్ మియా, ఎండి ఆజం, నింగ్గొల్ల జంగయ్య, గడ్డమీది శీను, గుడ్డోళ్ళ యాదగిరి, అంబటి శివ, చౌడపురం బలరాం, గోవింద్, కావలి రాజేష్, నక్క రాజు, కావలి నరేష్, దాస్పతి నారాయణ తదితరులు పాల్గొన్నారు. భగత్ సింగ్ యూత్ సభ్యులు గ్రామ పెద్దలు యువకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




# ప్రపంచ గుండె దినోత్సవం సందర్భంగా 2k వాక్

- ప్రతి ఒక్కరికి 30 నిమిషాలు వ్యాయామం తప్పనిసరి
- మెడికవర్ హాస్పిటల్స్ వైద్యులు & సిబ్బంది

**వారధి న్యూస్, హైదరాబాద్ :** ప్రపంచ గుండెల దినోత్సవం సందర్భంగా 2k వాక్ నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్. ఈ యొక్క కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్ కన్సల్టెంట్ సీటీవీఎస్ సర్జన్ డాక్టర్ సుధీర్ ,కన్సల్టెంట్ ఇం టర్వెన్షనల్ కార్డిఓలోజిస్ట్ డాక్టర్ సాకేత్ , సెంటర్ హెడ్ డాక్టర్ రాజ్ కుమార్, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.2k వాక్ ను మెడికవర్ హాస్పిటల్స్ నుంచి ప్రారంభించి పంజాగుట్ట సర్కిల్ నుంచి తిరిగి హాస్పిటల్ కి రావడం జరిగింది. అనంతరం డాక్టర్ సాకేత్ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో వృద్ధులలోనే కాకుండా యువతలో కూడా గుండె జబ్బుల ప్రమాదం వేగంగా పెరుగుతోంది. హృదయ సంబంధ వ్యాధులు ప్రపంచవ్యాప్తంగా మరణాలకు ప్రధాన కారణం అవుతున్నాయని తెలిపారు . మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్లు, ఒత్తిడితో కూడిన జీవితం ఇందుకు ప్రధాన కారణాలు అని అయన అన్నారు . ప్రపంచ హృదయ దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 29న 2k వాక్ ను నిర్వహించామని వెల్లడించారు . గుండె జబ్బుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి వివిధ కార్యక్రమాలను చేపట్టామని తెలిపారు. .ముఖ్యంగా జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని అన్నారు. డాక్టర్ సుధీర్ మాట్లాడుతూ జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకోవడం ద్వారా గుండె సంబంధిత వ్యాధులకు దూరంగా ఉండవచ్చు అని అన్నారు. రెగ్యులర్ వ్యాయామం, శారీరక శ్రమ లేకపోవడం కూడా గుండె జబ్బులకు ప్రధాన కారణం అవుతున్నాయని అన్నారు . వాకింగ్, జాగింగ్ లేదా సైక్లింగ్ వంటి 30 నిమిషాల శారీరక శ్రమను ప్రతి రోజూ చేయండి ప్రజలకు డాక్టర్ సూచించారు. ఇది గుండెను బలపరుస్తుంది. శరీరంలో కొవ్వు పేరుకు పోకుండా చేస్తుంది. తద్వారా ఊబకాయం, రక్తపోటు, కొలెస్ట్రాల్ను నియంత్రిస్తుంది ఈ సందర్భంగా తెలిపారు.



# సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ పర్యటన

- మోసపూరిత మాటలు నమ్మవద్దు
- డబుల్ బెడ్ రూమ్ విషయంలో ఎవరికి డబ్బులు ఇవ్వకండి
- పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ కేటాయింపు
- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**వారధి న్యూస్, హైదరాబాద్ :** కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని శ్రీ రామ్ నగర్ , మారెడ్ పల్లి ,సిల్వర్ కాంపౌండ్ ,నారాయణ జొప్పిడి ప్రాంతలలో ఉన్న డబుల్ బెడ్ ఇల్లు నియోజకవర్గంలోని ప్రజలకు మాత్రమే వస్తాయి అని , ఈ ప్రభుత్వం స్థానికేతురాలకు ఇస్తుంది అనే వార్త నమోదని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరిన ఎమ్మెల్యే శ్రీ గణేష్ . డబుల్ బెడ్ రూమ్ ల విషయాన్ని మంత్రలు పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో పాటు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే . డబుల్ బెడ్ రూమ్ విషయంలో మధ్యవర్తులకి , ఏ రాజకియా పార్టీ నాయకుడికి డబ్బులు ఇవ్వొద్దని , మోసపోతారని ప్రజలు నేరుగా ఆర్డీఓ , ఏంఆర్ఓ ని కలిసి దరఖాస్తు చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ విషయాని ముందుగానే ఆర్డీఓ, ఏంఆర్ఓల దృష్టికి తీసుకెళ్లానని , వారు స్వయంగా వచ్చి నిసహాయ స్థితిలో ఉన్న పేదలను ఎంపిక చేసి, పారదర్శకంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను కేటాయించాలని , ఎలాంటి ఒత్తిడికి లొంగొద్దని వారికి చెప్పినట్టు ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.




# యువత సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడాలి

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**వారాధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** మన దేశ సంస్కృతి, సాంప్రదాయాలను యువత కాపాడాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. జిల్లా యువజన ,క్రీడా శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్ లో జిల్లాస్థాయి యువజన ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ముఖ్య అతిథిగా హాజరై యువజన ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలన చూసి ప్రారంభించారు. స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.జానపద కళాకారులు రాములు, కళాకారుని పద్మాలయ లను శాలువాతో సత్కరించారు. విద్యార్థులు ప్రదర్శించిన జానపద నృత్యాలను కలెక్టర్ తిలకించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తిలో ఏదో ఒక కళ దాగి ఉంటుందని దానిని బయట తీయటానికి యువజన ఉత్సవాలు ఉపయోగపడతాయన్నారు. స్వామి వివేకానందుడిని యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉందని, యువత తలుచుకుంటే సాధించనిది ఏమీ లేదని అన్నారు. యువత చెడు మార్గంలో పయనించకుండా సన్మార్గంలో పయనించాలని అన్నారు.విద్యార్థులు కేవలం విద్యయే కాకుండా క్రీడలు సాంస్కృతిక కళల్లో నైపుణ్యం సాధించాలని కలెక్టర్ సూచించారు. మండల స్థాయిలో వివిధ జానపద కళల్లో ప్రతిభ ఉన్న విద్యార్థులను గుర్తించి, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ సాధించేలా కృషి చేసి నాగర్ కర్నూల్ జిల్లాకు జాతీయస్థాయి లో మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. యువత వివిధ జానపద కళల్లో ప్రతిభ సాధించిన విద్యార్థులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తుందని కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈ సందర్భంగా తెలిపారు.యువజన ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన అధికారులను కలెక్టర్ అభినందించారు.సేంద్రీయ పద్ధతుల్లో పెంచే కూరగాయలను నిల్వ ఉంచే పద్ధతులను కలెక్టర్ విద్యార్థులకు వివరించారు.వివిధ జానపద నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించిన విద్యార్థులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడల అధికారి సీతారాం నాయక్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ పాండు, డిఎస్ఓ రాజశేఖర్ రావు, జానపద కళాకారులు, పద్మాలయ రాములు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుంది

- క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి
- అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** అచ్చంపేట సాయి నగర్ జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ డివిజన్ స్థాయి క్రీడోత్సవాలు టోర్నమెంట్ మరియు సెలక్షన్ కార్యక్రమానికి అచ్చం పేట ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూక్రీడలతోనే మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ప్రభుత్వం క్రీడాభివృద్ధికి అధిక మొత్తంలో నిధులు కేటాయిస్తూ విద్యార్థులను క్రీడా రంగంలో మరింత ఉన్నతంగా రాణించడానికి అన్ని రకాల వసతులు సదుపాయాలు కల్పిస్తుందన్నారు. సాయి నగర్ జెడ్పి ఉన్నత పాఠశాల కు అదనపు గదుల నిర్మాణం కోసం 60 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిందన్నారు.అచ్చంపేట నియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ కొరకై 60 లక్షల నిధులు మంజూరు కావడం జరిగిందని త్వరలోనే పనులు ప్రారంభించి నిరుద్యోగ యువతీ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నటువంటి యువకులందరూ కూడా ఈ యొక్క అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ను ఉపయోగించుకొని విద్యార్థులు, నిరుద్యోగులు అందరు కూడా సదవకాశాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. నియోజకవర్గంలో ప్రతి మండలంలో కూడా రాజీవ్ గాంధీ మినీ స్టేడియాన్ని ఏర్పాటు చేయబోతున్నరు. పైలెట్ ప్రాజెక్టుగా మూడు మండలాలను తీసుకోవడం జరిగిందని త్వరలో అచ్చంపేట పట్టణంలో ఉన్నటువంటి ఎన్టీఆర్ స్టేడియం ను రాజీవ్ గాంధీ స్టేడియంగా మారుస్తూ అన్ని రకాల వసతులతో ఏర్పాటు చేయడానికి త్వరలో ప్రణాళికలు రూపొందించి ఏర్పాటు చేయబోతున్నారు.నల్లమల ప్రాంతంలో ఉన్నటువంటి విద్యార్థులు విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు వారిలోని నై పుణ్యన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం తన వంతు సహాయంగా చేస్తుందన్నారు. విద్యార్థులందరూ కూడా విద్య పైన ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదువుకొని నియోజకవర్గ రాష్ట్రస్థాయిలో జిల్లా స్థాయిలో మంచి పేరు ప్రతిష్టలు ర్యాంకులు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు క్రీడాకారులు పాల్గొన్నారు.



# ఫోటో గ్రాఫర్ కుటుంబానికి సాయం చేసిన రగునాథ్పల్లి మండల ఫోటో గ్రాఫర్లు...

**వారధి న్యూస్, రగునాథపల్లి :** మండల కేంద్రం SRR స్టూడియో గంపల శ్రీనివాస్ తండ్రి కొద్ది రోజుల క్రితం అనారోగ్య సమస్యతో మరణించాడు మరియు ఆంధ్ర తండా గ్రామానికి చెందినటువంటి వినోద్ తల్లి మరణించగ విరిద్దరి కుటుంబాలకు రగునాథపల్లి ఫోటో గ్రాఫర్స్ ప్రగాఢ సానుభూతి తెలియపర్చి ఇరువురి కుటుంబాలకు 50 కిలోల చొప్పున బియ్యం సహాయం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ముప్పిడి సాంబ, ప్రధాన కార్యదర్శి గండ నవీన్, కుటుంబ భరోసా కన్వీనర్ కోయ్యడ రాజు, సభ్యులు బిర్రు సతీష్, పిట్టల మహేష్, పసులాది రాజకుమార్, m. కిషోర్, ch ఉపేందర్, k. మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు

# SFI నాయకులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివెయ్యాలి

- SFI జిల్లా సహాయ కార్యదర్శి యాకన్నా రాథోడ్




**వారధి న్యూస్, జనగామ :** విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం SFI రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థి మహా గర్జన ధర్నా నిర్వహించారు ధర్నా అనంతరం SFI రాష్ట్ర నాయకులను హైదరాబాద్ ఇందిరా పార్క్ దగ్గర అక్రమ అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించి అక్రమ కేసులు నమోదు చేసారు అని వెంటనే కేసులను ఎత్తివేయ్యాలని SFI జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ పార్క్ వద్ద నీరసన వ్యక్తం చేసారు ఈ సందర్భంగా యాకన్నా రాథోడ్ మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు, విద్యార్థుల సమస్యలు పరిష్కారం చూపకుండా అరెస్ట్ చెయ్యడం సిగ్గు చేటని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా 8000 వేల కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్ మరియు ఫీజు రియాంబర్మెంట్ ఉన్నాయని ప్రభుత్వ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని సంక్షేమ హాస్టళ్లు అక్కడే ఉన్నాయని మెస్ చార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు ప్రయివేట్ విద్యా సంస్థలలో ఫీజు దోపిడీ ని అరికట్టాలని మెమో పోస్టలను బర్తి చెయ్యాలని డిమాండ్ చేసారు సమస్యలు పరిష్కారం చేయకుంటే త్వరలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో SFI జిల్లా కమిటీ నాయకులు ఆర్యా, రాజు, అఖిల, పల్లవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు




# 31 వ చేనేత సంఘు వార్షిక సభ

**వారధి న్యూస్, గుండాల /యాదాద్రి :** గుండాలా మండలం లో చేనేత సంఘ 31 వ వార్షిక సమావేశం అధ్యక్షులు దుడుక ఉప్పలయ్య గారి అధ్యక్షతన జరిగింది. ఇట్టి మహా సభకు హాజరైన జిల్లా సహాయ సంచాలకులు చేనేత జాతి శాఖ అధికారి ఎండీ బమిళ్ మాట్లాడుతూ జిల్లా చేనేత సహకార సంఘమ్ జిల్లా లోనే లాభాల బాటలో నడుస్తూ చేనేత కార్మికులకి అందరికి పని కలిపిస్తూ నిదరంగా 40,000 లాభం అర్జించి ప్రభుత్వ పథకముల త్రిఫ్టు నూలు సబ్సిడీ ద్వారా కార్మికులకు నగదు సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి వో.శ్రీనివాస్, పాశికంటి లక్ష్మినర్సింహా,చిందం ప్రకాష్, చుంచు యాదగిరి,దుడుక సత్యనారాయణ,రమేష్ చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లా గ్రంధాలయ చైర్మన్గా గంగాపూర్ రాజేందర్ నియామకం

**వారధి న్యూస్,నాగర్ కర్నూలు బ్యూరో:** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకుడు ప్రముఖ సీనియర్ న్యాయవాది గంగాపురం రాజేందర్ ని నాగర్ కర్నూల్ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ గా రాష్ట్ర ప్రభుత్వం నియామకం చేస్తూ ఆదేశాలు జారీచేసింది.తెలంగాణ ఉద్యమం లో మరియు అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ వంశీకృష్ణ గెలుపే లక్ష్యంగా నిరంతరం కష్టపడి పని చేసినటువంటి నాయకుడికి దక్కిన గొప్ప గౌరవం అని అచ్చం పేట తెలంగాణ ఉద్యమకారులు వర్షం రక్తం చేస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ కి వెన్నంటునే ఉంటూ అచ్చంపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం వారి అడుగుజాడల్లో నడుస్తూ నిరంతరం గెలుపే లక్ష్యంగా పనిచేసినటువంటి ఉద్యమ నాయకుడుకి అభినందనలు తెలిపారు.గత ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను విస్మరిస్తే ఇది ప్రజా ప్రభుత్వం తెలంగాణ మలిదశ ఉద్యమకారులను గౌరవిస్తూ వారికి సముచిత స్థానం కల్పిస్తున్నటువంటి ప్రజా ప్రభుత్వం ఎమ్మెల్యే వంశీకృష్ణ కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.



# సిసి కెమెరాలు మాయమైన ఘటనపై విచారణ చేపట్టాలి

- కెమెరాలు ఎత్తుకెళ్లిన సిబ్బందిపై పోలిస్ కేసు పెట్టాలి
- బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్

**వారధి న్యూస్,వనపర్తి :**వనపర్తి జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ కార్యాలయంలో సీసీ కెమెరాలు మాయమైన ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బిసి పొలిటికల్ జెఎసి చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ కోరారు.ఈ మేరకు శనివారం వనపర్తి అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్‌గారిని ఆయన కార్యాలయంలో కలిసి మాట్లాడారు.ఈ సందర్భంగా రాచాల మాట్లాడుతూ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వినయ్ ప్రభు గత మూడు నెలలుగా విధులకు హాజరు కాకుండా ఇంటివద్దకే హాజరు రిజిస్టరు తెప్పించుకుని సంతకాలు చేసి జీతం తీసుకుంటున్నాడని, అతనిపై చర్యలు తీసుకోవాలని గురువారం కలెక్టర్ ఆదర్శ్ సురభి గారికి ఫిర్యాదు చేసిన నేపథ్యంలో సాక్ష్యాలు దొరకకూడదనే ఉద్దేశంతోనే శుక్రవారం కెమెరాలు మాయం చేసినట్లు వినయ్ ప్రభు గారిపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయన్నారు.కలెక్టరేట్ కార్యాలయంలోనే ఇలా జరగడం జిల్లాలో తీవ్ర చర్చనీయాంశమైందని, ఈ ఘటనపై త్వరితగతిన విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జెఎసి నాయకులు రాఘవేందర్ గౌడ్, బాలరాజు యాదవ్, భరత్, మహిందర్ నాయుడు, శివ గౌడ్, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## గాంధీ గేటు ముందున్న యాచకులను ఖాళీ చేపించిన ట్రాఫిక్ పోలీసులు

**వారధి న్యూస్, హైదరాబాద్ :** గాంధీ ఆసుపత్రి ఎదురుగా మెట్రో స్టేషన్ ఫుట్ పాత్ పై, డివైడర్ పై నివసిస్తున్న యాచకులను ట్రాఫిక్ పోలీసులు అక్కడి నుంచి పంపించేశారు . గత కొన్నేళ్ల నుండి గాంధీ ఆస్పత్రి దగ్గర ప్రతి రోజు అన్నదానాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ అన్నదానాలతో ఇక్కడ స్థిర నివాసం ఏర్పరచుకొని యాచకులు రోడ్డు ప్రమాద బారిన పడుతున్నారు అని తెలిపిన సీఐ . అదే విధంగా కొంత మంది యాచకులు మద్యం మత్తు లో దారిన వచ్చిపోయే వారి పై దాడికి పాల్పడుతున్నారని అన్నారు . రాత్రి వేళలో వాహనదారులను భయభ్రాంతులకు కూడా గురి చేస్తున్నాడని దృష్టికి వచ్చిందని తెలిపారు. గాంధీ గేటు ముందు రోడ్డు ప్రమాదాలు, గొడవలు జరగడంతో అక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్న యాచకులను ఇక్కడ నుండి పంపించేశామని తెలిపిన సీఐ . గాంధీ హాస్పిటల్ ముందు రోడ్ల పై, ఫుట్పాట్లపై ఎవరు ఉండరాదని ట్రాఫిక్ సిఐ హెచ్చరించారు.



## దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోండి

- ఊరేగింపులో డీజే లు, క్రాకర్స్ వాడరాదు
- చిలకలగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి

**వారధి న్యూస్, హైదరాబాద్:** చిలకలగూడ ఏసీపీ జైపాల్ రెడ్డి దుర్గామాత మండపాల నిర్వాహకులతో సమావేశం శనివారం నిర్వహించారు. దేవీ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రదలతో నిర్వహించుకోవాలని అయన సూచించారు. దుర్గామాత ఊరేగింపులో , మండపాల వద్ద డిజె సౌండ్ లు పెద్దగా పెట్టి ప్రజలకు ఇబ్బంది పెట్టరాదని మండప నిర్వాహకుల తెలిపారు . అదే విధంగా ఉత్సవాలలో భాగంగా క్రాకర్స్ గాని , డీజే లు గాని వాడరాదని తెలిపారు. మనం చేసే పూజ చుట్టు పక్కల వారికి ప్రశాంతత ఇవ్వాలని మండప నిర్వహకులకు తెలిపారు. చుట్టుపక్కల ఉండే జనాలకు ఎలాంటి ఇబ్బంది కలిగించవద్దని మండప నిర్వాహకులకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఏసిపి . శాంతి భద్రత సమస్యలు తలెత్తకుండా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా భక్తి భావంతో నిర్వహించాలని ఏసిపి జైపాల్ రెడ్డి సూచించారు.



## మండే నిప్పు కణం షాహిద్ భగత్ సింగ్

- ఏఐవైఎఫ్

**వారధి న్యూస్, వనపర్తి :**భారత స్వాతంత్ర్య సమర యోధుడు షహీద్ భగత్ సింగ్‌ను ఘనంగా స్మరించుకుంటూ, వనపర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌక్‌లో ఏఐవైఎఫ్, ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, మహిళా సమాఖ్య, డిహెచ్పిఎస్ ఆధ్వర్యంలో ఒక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎత్తం మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్, ఏఐటీయూసీ జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి గోపాలకృష్ణ తదితరులు, భగత్ సింగ్ బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా చేసిన పోరాటం, పార్లమెంటులో బాంబు వేయడం వంటి సంఘటనలను గుర్తు చేసుకున్నారు. 23 ఏళ్ల వయసులోనే దేశం కోసం తన ప్రాణాన్ని అర్పించిన భగత్ సింగ్ యువతకు స్ఫూర్తి ప్రతిమగా నిలుస్తారని, ఆయన పేరు దేశభక్తిని రగిలిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్, ఏఐటీయూసీ, మహిళా సమాఖ్య తదితర సంఘాల నేతలు పాల్గొన్నారు.




## పురుగుల మందు తాగి తల్లి కొడుకు ఆత్మహత్య

**వారధి న్యూస్, హైదరాబాద్ :** వారాసిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో తల్లి కొడుకు ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటుచేసుకుంది. వారాసిగూడ పార్సిగుట్ట న్యూ అశోక్ నగర్ కు చెందిన నాంపరి జయలక్ష్మి (63) భర్త చనిపోవడంతో కొడుకుతో నాంపరి రవికాంత్ తో కలిసి ఉండుంది. వారు శనివారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి తమ ఇంట్లో ఆత్మహత్య చేసుకున్నారు. చుట్టుపక్కల వారు 100కు డయల్ చేయగా స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను గాంధీ ఆసుపత్రికి పోస్ట్ నిమిత్తం తరలించారు. ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సిందని తెలిపిన పోలీసులు.



## గొల్లపల్లి మండలంలో ఆరోగ్య పరీక్షలు

**వారధి న్యూస్,జగిత్యాల:**గొల్లపల్లి మండలంలోని గొల్లపల్లి సెక్టార్ మరియు ఇబ్రహీం సెక్టార్ పరిధిలోని పిల్లలకు డాక్టర్ నరేష్ ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా, ఎత్తుకు తగ్గ బరువు, వయసుకు తగ్గ బరువు లేని పిల్లలకు ఆరోగ్య పరీక్షలు చేసి, మందులు అందజేయడం జరిగింది.సిడిపిఓ వీరలక్ష్మి గారు మాట్లాడుతూ, యస్ ఏ ఎం, ఎం ఎ ఎం తరచుగా అనారోగ్యాల బాధితులవుతుంటారని, అందుచేత వారికి ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే, ప్రతి 15 రోజులకు ఒకసారి అంగన్వాడి కేంద్రంలో పిల్లల బరువులు, ఎత్తులు, తూయించి, వారికి బాలామృతం ప్లేస్ అందజేయాలని టీచర్లను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సిడిపిఓ వీరలక్ష్మి, డాక్టర్ నరేష్, సూపర్వైజర్లు జానకి, జ్యోతి, అంగన్వాడి టీచర్లు, హెల్త్ స్టాఫ్, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీఓగా భాస్కర్ గౌడ్ కు అదనపు బాధ్యతలు

**వారధి న్యూస్, కుల్కచర్ల:**కుల్కచర్ల మండల ఎంపీఓగా భాస్కర్ గౌడ్ శనివారం అదనపు బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, భాస్కర్ గౌడ్ కు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ నాయక్, భాస్కర్ గౌడ్ ను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రమేష్, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్ తదితరులు పాల్గొన్నారు.






## తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆశయాలను గత పాలకులు అణగద్రోక్కారు ప్రొఫెసర్ కోదండరాం

**వారధి న్యూస్, సూర్యాపేట:**తెలంగాణ జన సమితి పార్టీ అధ్యక్షుడు, శాసన మండలి సభ్యులు ప్రొఫెసర్ కోదండరాం అభిప్రాయపడుతూ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఆశయాలను గత పాలకులు పదేళ్ల కాలం పాటు అణగద్రోక్కారని పేర్కొన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జె ఫంక్షన్ హాల్లో తెలంగాణ జన సమితి జిల్లా పార్టీ ప్లీనరీ సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన ఉద్దేశ్యాలు నెరవేర్చడంలో గత ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శించారు.ప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ, విద్యార్థులు, నిరుద్యోగుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బిఆర్ఎస్ ప్రభుత్వం, ఆత్మహత్య చేసిన అమరుల కుటుంబాలను ఎలా ఆదుకోగలిగిందో ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సామాన్య ప్రజలు కోరుకున్న తెలంగాణ కాకుండా, దొరల తెలంగాణను అనుభవించవలసి వచ్చింది," అని అన్నారు.ఆయన, బిఆర్ఎస్ ప్రభుత్వ అవినీతిని, అక్రమాలను తప్పుబడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులపాలు చేసినట్లు పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో 70 వేల కోట్లు అంచనా వేసి, 1 లక్ష 20 వేల కోట్లు ఖర్చు పెట్టినప్పటికీ, అవి పనికి రాకపోవడం కలకలం అని చెప్పారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నూతనగా తీసుకున్న అప్పుల భారం గురించి కూడా ఆయన వివరించారు. విద్యుత్ కొనుగోలులో ప్రజలకు సరైన వివరాలు ఇవ్వకపోవడం, ధరణి పథకం వల్ల పేదల భూములు అక్రమార్కుల చేతిలోకి వెళ్లడం వంటి అంశాలను ఆయన అవగతం చేసారు.ప్రజ సంక్షేమ పథకాలపై అప్రమత్తంగా ఉండాలని, అందుబాటులో ఉన్న పథకాలు అర్హులకి మాత్రమే అందించడానికి కృషి చేయాలని పార్టీ కార్యకర్తలకు సూచించారు.ఈ సమావేశంలో జిల్లా పార్టీ అధ్యక్షులు గట్ల రమా శంకర్ అధ్యక్షతన తెలంగాణ జన సమితి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట్ల ధర్మార్జున్, పార్టీ ప్రధాన కార్యదర్శి మొగంపల్లి ఆశప్ప, నాయకులు సర్దార్ వినయ్ కుమార్, నారబోయిన కిరణ్ కుమార్, బొడ్డు శంకర్, బచ్చలికూరి గోపి, వీరేశ్ నాయక్, కృష్ణారెడ్డి, చంద్రకాంత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కెపిహెచ్ బి లో ఎగ్జిబిషన్ ప్రారంభం

**వారధి న్యూస్, కూకట్ పల్లి:**కూకట్ పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థానికులను, చిన్నారులను అలరించేందుకు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిర్వాహకులు రాజారెడ్డి, గత ముప్పై సంవత్సరాలుగా హైదరాబాద్ సహా దేశం నలుమూలలలో ఎగ్జిబిషన్లు నిర్వహించిన అనుభవంతో ప్రత్యేక సెట్లు ఏర్పాటు చేసి, కూకట్ పల్లిలో ప్రత్యేకంగా ఈ ఎగ్జిబిషన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ ఎగ్జిబిషన్ లో దసరా, దీపావళి సెలవుల సందర్భంగా చిన్నారులకు ఆహ్లాదం, ఆనందం పంచే ఉద్దేశంతో ఆగ్రాలోని తాజ్ మహల్ నమూనాతో ముఖద్వారం, ఎర్ర కోట సెట్టు, 60 రకాల లైవ్ బర్డ్స్, 30 రకాల అమ్యూజ్మెంట్ రైడింగ్స్, వందకు పైగా హాండ్లూమ్స్, హ్యాండ్ క్రాఫ్ట్స్ స్టాల్స్ ఏర్పాటు చేశారు. అలాగే పలు రకాల రుచి కరమైన తినుబండారాలు కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు.ఈ ఎగ్జిబిషన్ నిర్వహణ వల్ల దాదాపు ఆరు వందల మంది కార్మికులు ఉపాధి పొందుతున్నట్లు వెల్లడించారు. ఎగ్జిబిషన్ ఉదయం 11 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు అందుబాటులో ఉంటుందని, పిల్లలు, పెద్దలు కుటుంబసమేతంగా ఈ ఎగ్జిబిషన్ ను సందర్శించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజారెడ్డి, వెంకట్ రెడ్డి, జావేద్, భారత్ తదితరులు పాల్గొన్నారు.



## అధికారులు మార్కింగ్ చేసిన కుటుంబాలు ప్రభుత్వానికి సహకరించాలి

- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక

**వారధి న్యూస్, రంగారెడ్డి:**మూసీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు స్వచ్ఛందంగా ప్రభుత్వం కేటాయించిన డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు వెళ్ళి, మెరుగైన సౌకర్యాలు పొందాలని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం రాజేంద్రనగర్ లోని ఎమ్మార్వో కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గండిపేట, రాజేంద్రనగర్ మండలాల పరిధిలోని మూసీ పరివాహక ప్రాంతాల్లో దాదాపు 339 ఇళ్లను గుర్తించామని, ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వీటిని కేటాయించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా ఒప్పుకోని వారు కూడా డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు వెళ్లాలంటే, అక్కడ ఉన్న పరిస్థితుల కంటే మెరుగైన పరిస్థితులు కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 175 నివాస గృహాలు గుర్తించబడ్డాయి. శనివారం సాయంత్రం 22 మంది తమకు కేటాయించిన ఇళ్లకు వెళ్లినట్లు ఆయన వెల్లడించారు. జియాగూడలో 15 కుటుంబాలు, నార్సింగి ప్రాంతంలో 7 కుటుంబాలు డబుల్ బెడ్రూమ్ ఇళ్లకు పంపబడ్డాయి. ఆదివారం మరికొంతమంది సిద్ధంగా ఉన్నారని చెప్పారు.ప్రజలు అపోహలు, భయాందోళాలను నమ్మకుండా, అధికారులతో సహకరించాలని, ఏమైనా అనుమానాలు ఉంటే వాటిని నివృత్తి చేస్తామని కలెక్టర్ శశాంక సూచించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రతీమాసింగ్, ఆర్డీవో వెంకట్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మార్వో తదితరులు పాల్గొన్నారు.



## అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ఇబ్బందిగా మారితే కఠిన చర్యలు తప్పవు


- ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**వారధి న్యూస్, కుత్బుల్లాపూర్:**నిజాంపేట్ మున్సిపల్ కార్యాలయంలో "అభివృద్ధి పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశం"లో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా, ఆయన కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చెత్తను తరలించడంలో శానిటేషన్ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. "అధికారుల నిర్లక్ష్యంతో ప్రజలకు ఇబ్బందులు కలిగితే కఠిన చర్యలు తప్పవు" అని ఆయన స్పష్టం చేశారు.అతను ఓపెన్ జిమ్‌లను సక్రమంగా నిర్వహించాలని, కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లలో ఇప్పటికే ఉన్న ఓపెన్ జిమ్ మరియు పార్కులను నిర్వహించడంతో పాటు, నూతన ఓపెన్ జిమ్‌ల ఏర్పాటుకు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.పార్కుల్లో అవసరానికి అనుగుణంగా హై మాస్ లైట్ల ఏర్పాటును కూడా సూచించారు. కాలనీలలో ప్యాచ్ వర్క్ పనులను వెంటనే పూర్తిచేయాలని, అభివృద్ధి పనుల నిమిత్తం ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా తవ్విన సీసీ రోడ్ల ప్యాచ్ వర్క్ పనులను తాత్కాలికంగా నిలిపి ఉంచకుండా వెంటనే పూర్తి చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, కమిషనర్ డి. సౌజన్య, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వారధి న్యూస్:** రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం, కలెక్టర్ కార్యాలయంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా, కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారులపై అధిక సంఖ్యలో ప్రమాదాలు జరుగుతున్నాయని, వీటిని నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని పోలీసు, రవాణా, జాతీయ రహదారుల శాఖ అధికారులను సూచించారు. జిల్లా లో ప్రమాద స్థలాలను గుర్తించి, అక్కడ స్పీడ్ బ్రేకర్లు, సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రయాణికుల భద్రతను మెరుగుపరచాలనే ఉద్దేశంతో, ప్రమాదాల నివారణకు ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్టు చెప్పారు. ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించని వారిపై, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, జిల్లా రవాణా అధికారి వెంకట్ రెడ్డి, పంచాయతీ రాజ్ ఈఈ ఉమేష్, ఆర్అండ్బీ ఇన్చార్జి ఈఈ శ్రీధర్ రెడ్డి, తాండూర్, వికారాబాద్, కొడంగల్, పరిగి డీఎస్పీలు, ఎక్సైజ్ శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.



విశ్వ వారధి
తెలుగు దిన పత్రిక
www.varadhinews.com

# Movie Time మూవీ టైమ్

# 700 మందితో నేషనల్ క్రష్ డాన్స్...!



నేషనల్ క్రష్ రష్మిక మందన్న తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో పలు సినిమాల్లో నటిస్తోంది. హిందీలో ఈమె చేసిన యానిమల్ సూపర్ హిట్ అవ్వడంతో అక్కడ మరిన్ని సినిమాల్లో నటించే అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతానికి ఈ అమ్మడు బాలీవుడ్ యంగ్ స్టార్ హీరో విక్కీ కౌశల్ హీరోగా రూపొందుతున్న చావా సినిమాలో నటిస్తుంది. ఈ సినిమా కోసం రష్మిక మందన్న ఇతర సినిమాలతో పోల్చితే కాస్త ఎక్కువ టైం స్పెండ్ చేయడంతో పాటు, ఎక్కువ కష్టపడుతుందట. ఈ విషయాన్ని స్వయంగా ఆమె సన్నిహితులు చెబుతున్నారు. చావా సినిమా రష్మిక కెరీర్ లో చాలా స్పెషల్ మూవీ అనే టాక్ సైతం వినిపిస్తుంది. తాజాగా చావా సినిమా గురించిన మరో ఆసక్తికర వార్త ఒకటి సోషల్ మీడియాలో వినిపిస్తుంది. సినిమా కోసం రష్మిక మందన్నపై భారీ బడ్జెట్ తో ఒక పాట ను షూట్ చేశారట. బాలీవుడ్ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఇటీవల ఏకంగా 700 మంది డాన్సర్స్ తో రష్మిక మందన్న ఆ భారీ సాంగ్ ను చేసిందట. రష్మిక అంత మంది తో కలిసి చేసిన డాన్స్ సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తుందని అంటున్నారు. ఆ పాటలో రష్మిక మందన్న మునుపు ఎప్పుడు లేని విధంగా చాలా అందంగా కనిపించడం తో పాటు, చాలా ఎనర్జిటిక్ గా డాన్స్ చేసినట్లు సమాచారం అందుతోంది. చావా సినిమా లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందుతోంది. విక్కీ కౌశల్ హీరోగా ఇప్పటి వరకు వచ్చిన సినిమాల్లో చావా సినిమా అత్యధిక బడ్జెట్ సినిమాగా వార్తలు వస్తున్నాయి. బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో హిట్ దక్కించుకుంటున్న విక్కీ కౌశల్ మరో భారీ విజయాన్ని ఈ సినిమాతో దక్కించుకునే అవకాశాలు ఉన్నాయి అంటూ సినీ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రష్మిక మందన్న కి ఉన్న క్రేజ్ నేపథ్యంలో చావా సినిమాల్లో ఆమె పై ప్రత్యేక పాటను చిత్రీకరించారని, ఆమె ఫ్యాన్స్ తో పాటు ప్రతి ఒక్కరు సినిమాను ఎంజాయ్ చేయడంతో పాటు, పాటను ఎంజాయ్ చేస్తారు అంటూ యూనిట్ సభ్యులు నమ్మకంగా చెబుతున్నారు. విక్కీ కౌశల్, రష్మిక మందన్న జంటగా నటించిన 'చావా' సినిమా ను డిసెంబర్ లో ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. అదే డిసెంబర్ 6న రష్మిక నటిస్తున్న టాలీవుడ్ మూవీ పుష్ప 2 సైతం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. రెండు సినిమాలు ఒక రోజున రాబోతున్న నేపథ్యంలో ఆమె ఫ్యాన్స్ కి డబుల్ ధమాకా అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అయితే కొందరు మాత్రం ఒకే వారంలో ఆమె రెండు సినిమాలు రావడం సరైనది కాదు అనే అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి నేషనల్ క్రష్ మరో బాలీవుడ్ హిట్ ను సొంతం చేసుకుంటుందా అనేది చూడాలి. తమిళంలో ఈమె నటిస్తున్న కుబేరా సినిమా సైతం ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది.



# 'గేమ్ చేంజర్' నుంచి 'రా మచ్చా మచ్చా..'

గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్'. శ్రీ మతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్, దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో కియారా అద్వాని హీరోయిన్. 2024 క్రిస్మస్ సందర్భంగా సినిమాను తెలుగు, తమిళ్, హిందీ భాషల్లో విడుదలకు సిద్ధమవుతోన్న ఈ సినిమా అప్డేట్స్ కోసం ఫ్యాన్స్, ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. తాజాగా మూవీ నుంచి సెకండ్ సాంగ్ 'రా మచ్చా మచ్చా..' సాంగ్ ప్రోమోను మేకర్స్ విడుదల చేశారు. తెలుగు, తమిళంలో పాటు ' రా మచ్చా మచ్చా..' అంటూ సాగే ఈ పాట హిందీలో ' ధమ్ తు దికాజా..' అంటూ అలరించనుంది. మ్ చరణ్ ఇంట్రడక్షన్ సాంగ్‌గా తెరకెక్కిన ఈ పాట సెప్టెంబర్ 30న పాట రిలీజ్ అవుతుంది. కాగా శనివారం ప్రోమో విడుదలైంది. రా మచ్చా మచ్చా రా.. అంటూ సాగుతున్న ఈ పాటను ఇండియన్ సినీ హిస్టరీలో నెవ్వర్ బిఫోర్ అనేలా స్టార్ డైరెక్టర్ శంకర్ తన మార్క్‌ను చూపిస్తూ తెరకెక్కించారని ప్రోమో చూస్తుంటే అర్థమవుతుంది. ఎనర్జిటిక్, స్టైలిష్ లుక్‌లో రామ్ చరణ్ ఆకట్టుకుంటున్నారు. ఇక గ్రేస్‌తో ఆయన వేసిన హుక్ స్టెప్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంది. ఈ స్టెప్ నెట్టింట ఓ రేంజ్‌లో వైరల్ అవుతుందనటంలో సందేహం లేదు. ఇందులో ఏకంగా 1000కి పైగా జానపద కళాకారులు ఈ పాటలో గ్లోబల్ స్టార్ రామ్ చరణ్‌తో కలిసి డాన్స్ చేయటం విశేషం. అది కూడా భిన్నత్వానికి ఏకత్వమైన మన దేశంలోని ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా, కర్ణాటక, వెస్ట్ బెంగాల్, జార్ఖండ్ రాష్ట్రాలకు చెందిన జానపద కళాకారులు.. ఇందులో భాగమవటం విశేషం. ధ్రప్రదేశ్‌లో సంస్కృతులను బేస్ చేసుకుని పాటను శంకర్ వినూత్నంగా తెరకెక్కించారు. ఏపీలో గుసాడి, కొమ్ము కోయ, తప్పెట గుళ్లు వంటి జానపద నృత్యాలతో పాటు వెస్ట్ బెంగాల్‌కు చెందిన చౌ, ఒరిస్సాకు చెందిను గుమ్రా, రానప్ప, పైకా, దురువ వంటి వాటితో పాటు కర్ణాటకు చెందిన హలారి. ఒక్కలిగ, గొరవర, కుణిత వంటి నృత్య రీతులను కూడా భాగం చేశారు. గ్రాండియర్ లుక్, డిఫరెంట్ సౌండింగ్‌తో పాట పల్లవి వింటుంటేనే డాన్స్ వేయాలనేంత ఎనర్జిటిక్‌గా ఉంది. గణేష్ ఆచార్య మాస్టర్ కొరియోగ్రఫీలో మ్యూజిక్ సెన్సేషన్ తమన్ సంగీత సారథ్యంలో పాట రూపుదిద్దుకుంది. తెలుగు, తమిళం, హిందీలో నకాష్ అజీజ్ పాడిన ఈ పాటను తెలుగులో అనంత్ శ్రీరామ్ రాయగా, తమిళంలో వివేక్, హిందీలో కుమార్ రాశారు. ప్రోమోతో ఇక పూర్తి పాట వినాలనే ఆతృత అందరిలోనూ మరింతగా పెరిగింది. సెప్టెంబర్ 30న పూర్తి పాట విడుదల కానుంది.

# 30న 'జీబ్రా'గ్లింప్స్ రిలీజ్



ట్యాలెంటెడ్ హీరో సత్య దేవ్, కన్నడ స్టార్ డాలీ ధనంజయ మోస్ట్ ఎవైటెడ్ మల్టీ-స్టారర్ 'జీబ్రా'. ఈశ్వర్ కార్తీక్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని పద్మజ ఫిలింస్ ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్ టౌన్ పిక్చర్స్ బ్యానర్లపై SN రెడ్డి, S పద్మజ, బాల సుందరం, దినేష్ సుందరం నిర్మిస్తున్నారు. ఇటీవలే రిలీజ్ చేసిన మోషన్ పోస్టర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. తాజాగా మేకర్స్ జీబ్రా గ్లింప్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేశారు. సెప్టెంబర్ 30న జీబ్రా గ్లింప్స్ రిలీజ్ కానుంది. సత్య దేవ్, డాలీ ధనంజయ ను డైనమిక్ గా ప్రజెంట్ చేసిన అనౌన్స్మెంట్ పోస్టర్ అదిరిపోయింది. ప్రియా భవానీ శంకర్, జెన్నిఫర్ పిసినాటో హీరోయిన్స్ గా నటిస్తున్న ఈ చిత్రంలో సత్యరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. లక్ ఫేవర్స్ ది బ్రేవ్ అనే ట్యాగ్‌లైన్ తో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సత్య పొన్మార్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఎస్ శ్రీలక్ష్మి రెడ్డి సహ నిర్మాత. మీరాఖ్ డైలాగ్స్ రాస్తుండగా, అనిల్ క్రిష్ ఎడిటర్.